


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 13-01-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 107 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రైతన్నలకు నూతన జవసత్వాలందిస్తాం

- బలీయశక్తిగా బీజేపీ ఎదుగుతోంది
- అభివృద్ధి పనుల్లో వెనుకడుగు వేయం
- ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ బీజేపీ లక్ష్యం
- బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశం
- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ : దశాబ్దాల నిర్లక్ష్యంతో వ్యవసాయం, రైతులు కుదేలైపోయారు అని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశ రైతన్నలకు నూతన జనసత్వాలు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో జరుగుతున్న బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశంలో మోదీ పాల్గొని ప్రసంగించారు. అందరికీ అన్నం పెట్టే రైతన్నకు కడుపు నింపే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. తరువాయి 2లో..

## యూపీలో బీఎస్పీ

ఖరారైన పొత్తు, సీట్ల పంపకం

దేశ రాజకీయాల్లో సరికొత్త విప్లవం

భాజపాకు సమాధానం చెప్పేందుకే పొత్తు

ఉత్తర ప్రదేశ్‌లో పట్టుసాధిస్తాం



లఖ్‌నవూ: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్‌లో పట్టు సాధించేందుకు సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కలిసి పోటీ చేసేందుకు సిద్ధమయ్యాయి. ఇందులో భాగంగా ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్, బీఎస్పీ అధినేత్రి మాయావతి శనివారం సంయుక్త మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. పొత్తు, సీట్ల తరువాయి 2లో..

## కృష్ణా నదిపై ఐకానిక్ వంతెన

శంఖుస్థాపన చేసిన సీఎం .. యోగ భంగిమను పోలిన పైలాన్

ల్యాండ్ పూలింగ్‌కు సహకరించిన రైతులు .. 2 గంటల ప్రయాణ సమయం ఆదా

నీటిశుద్ధి ప్లాంట్‌కు భూమిపూజ



అమరావతి : నవ్యాంధ్ర రాజధాని అమరావతికి సంబంధించి రెండు కీలకమైన ప్రాజెక్టులకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ఉదయం శంకుస్థాపన చేశారు. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిని రాజధానితో అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు చంద్రబాబు ఇబ్రహీంపట్నం సమీపంలోని పవిత్రసంగమం వద్ద శంకుస్థాపన చేశారు. తాగునీటి అవసరాలకు చేపడుతున్న నీటిశుద్ధి ప్లాంట్‌కు కూడా భూమిపూజ చేశారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని పవిత్రసంగమం నుంచి అమరావతి వరకు కృష్ణానదిపై రూ.1387 కోట్లతో 3.2కి.మీ.ల పొడవైన ఐకానిక్ వంతెనను నిర్మించనున్నారు. దీని మధ్యలో తరువాయి 2లో..

## మహానేత వైఎస్సార్‌కు జగన్ నివాళి



పులివెందుల : ఇడుపులపాయలోని మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద ఏపీ ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. 3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రను విజయవంతంగా ముగించుకుని తరువాయి 2లో..

## సబ్ కా సాత్ సబ్ కా వికాస్

- నినాదమే బిజెపి విధానం
- అందుకే లోక్‌సభ ఎన్నికల్లో గెలిచాం
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ: గత యూపీఏ పాలనపై రక్షణ శాఖమంత్రి నిర్మలా సీతారామన్ విమర్శలు గుప్పించారు. భాజపా జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ... యూపీఏ పాలనలో అవినీతి ప్రబలిపోయింది. ఉగ్రవాద చర్యలకు అడ్డుకట్ట పడలేదు. పాలనలో విధానాలన్నీ పక్షపాత ధోరణితో ఉండేవి. పేదరికంపై ఆ ప్రభుత్వం దృష్టి పెట్టలేదు. అందుకే 2014 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. మేము భారీ మెజార్టీతో గెలిచాం. దేశంలో శాంతికి భంగం కలిగించేందుకు ఉగ్రవాదులకు ఎటువంటి అవకాశమూ ఇవ్వబోమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం నిరూపించింది. మోదీని గద్దె దించేందుకు సాయం కోరడానికి.. ప్రతిపక్ష పార్టీల్లోని కొందరు పాకిస్థాన్‌కు వెళ్లారు. తరువాయి 2లో..

## తూ.గో జిల్లా 'దేశా'నికి కంచుకోట



రాజమండ్రి: తూర్పుగోదావరి జిల్లా టీడీపీకి కంచుకోట, రాబోయే ఎన్నికల్లో జిల్లాలో 19 అసెంబ్లీ స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల కోరిక మేరకే సీఎం చంద్రబాబు పింఛన్లను రూ. 2వేలకు పెంచారని, పింఛన్ల పెంపుతో 54 లక్షల మందికి లబ్ధి పొందుతారని హోంమంత్రి చినరాజప్ప చెప్పారు. శనివారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర హోం మంత్రి చినరాజప్ప మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆటోలపై పన్ను రాయితీని తెలుగుదేశం ప్రభుత్వం కల్పించిందన్నారు. సంక్షేమ తరువాయి 2లో..

## చంద్రబాబుకు భయం పట్టుకుంది

ఎన్ఐఏ విచారణను రీకాల్ చెయ్యాలి .. వైఎస్సార్ సీపీ నేత బొత్స సత్యనారాయణ



హైదరాబాద్ : ప్రతిపక్షనేత, వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు బదిలీ చేయడంతో సీఎం చంద్రబాబు నాయుడికి భయం పట్టుకుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారయణ వ్యాఖ్యానించారు. శనివారం పార్టీ కేంద్రకార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసును ఎన్ఐఏకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ చంద్రబాబు లేఖ రాయడాన్ని తప్పుబట్టారు. భయంతోనే చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారన్నారు. ఎన్ఐఏ విచారణ చేయాలని కోర్టే తీర్పు ఇచ్చిందని, ఏపీ పోలీసుల నివేదికలో కూడా వైఎస్ జగన్‌పై హత్యాయత్నం జరిగిందని స్పష్టంగా ఉందన్నారు. ఈ తరువాయి 2లో..

## రెండు రోజుల ముందే సంక్రాంతి కళ

- కళాకారుల విన్యాసాలతో హోరెత్తిన ఉడా బాలల ప్రాంగణం
- జనవరి నుండి పింఛనుదారులకు రెట్టింపు భరోసా
- వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, చైర్‌పర్సన్ లాలం భవాని, తదితరులు



విశాఖపట్నం: జిల్లా యంత్రాంగం అధికారికంగా ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు ఎంతో ఉత్సాహంగా పలు కళాకారుల, జానపద, సాంప్రదాయ నృత్యాలతో అందరినీ అలరించాయి. శనివారం ఉదయం స్థానిక ఉడా బాలల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాలు గ్రామీణ వాతావరణాన్ని తరువాయి 7లో..

## అభివృద్ధిలో ఏపీకి ఎవరూ సాటిరారు

అనంతపురం: అభివృద్ధిలో ఏపీకి ఎవరూ సాటిరారని మంత్రి కాల్వ శ్రీనివాసులు స్పష్టం చేశారు. వైసీపీ దోపిడీ దొంగల పార్టీ అని దుయ్యబట్టారు. భవిష్యత్‌లో ప్రతిపక్ష నేత జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదని, వైసీపీకి ప్రజలు రాజకీయంగా సమాధి కడతారని కాల్వ శ్రీనివాసులు హెచ్చరించారు.









# యువత వివేకానంద స్ఫూర్తితో మెలగాలి

- అమ్మ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి
- సంస్థ ఉపాధ్యక్షులు కరణం అప్పలనాయుడు




వివేకానందకు నివాళ్ళుఅర్పిస్తున్న దృశ్యం

నర్సీపట్నం : ప్రభుత్వ ఉద్యోగాల కోసమే ఎదురు చూడకుండా వృత్తి నైపుణ్య శిక్షణ కలిగి యువత భారత్ భవిష్యత్‌కు ఉపయోగపడాలని అమ్మ స్వచ్ఛంధ సంస్థ ఉపాధ్యక్షుడు కరణం అప్పలనాయుడు కోరారు. శనివారం వివేకానంద 156వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కార్పొరేషన్ల ద్వారా అందుతున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నర్సీపట్నం ప్రాంతంలో యువత చెడు మార్గం విడిచిపెట్టి సన్మార్గంలో నడవటానికి అనేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యాదగిరి దాసు, కాళ్ల కిరణ్‌కుమార్, బాలాజీ, సోమిరెడ్డి రాము, స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకుడు కృష్ణ, కాళ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# 17 నుండి మీ సేవ నిర్వాహకుల సమ్మె



తహశీల్దార్ జాన్సన్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న మీ సేవ నిర్వాహకులు

రోలుగుంట : రోలుగుంట మండలం మీసేవ నిర్వాహకులు ఈ నెల 17వ తేదీ నుండి సమ్మె చేయనున్నారు. దీనికి సంబంధించి శనివారం రోలుగుంట తహశీల్దార్ జాన్సన్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ముఖ్యంగా వారికి కనీస వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని, రూమ్ ంట్, కరెంటు బిల్లు, నెట్ బిల్లు ఇప్పుడు ఇచ్చేటువంటి కమిషన్ పెంచాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. వారి డిమాండ్లు పరిష్కరించేంత వరకు సెంటర్లు తీయమని నిర్వాహకులు తెలియజేశారు. చాలీచాలని కమిషన్‌తో చాలా ఇబ్బందుల్లో పడుతున్నామని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు ప్రసాద్, సాయిప్రకాష్ పాల్గొన్నారు.

# 33 వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు శనివారం నాటికి 33 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ సంపతిపురం మాజీ సర్పంచ్ నంబారు శ్రీను తన కుటుంబ సభ్యుల పేర్లను నకిలీ లబ్ధిదారులుగా తయారు చేసి ఆ పేర్లతో సుమారు రెండు కోట్ల రూపాయలు కాజేయ డానికి ప్రయత్నం చేస్తే దాన్ని జనసేన పార్టీ అడ్డగించిందన్నారు. ఆ తర్వాత ఎమ్మెల్యే పీలా గోవిందు సత్య నారాయణ ఏం చేశారో తెలియదు కానీ మొత్తం పరిహారాన్ని ఇవ్వకుండా భూములు సేకరించడానికి చర్యలు తీసుకోవడంతో దీక్షలకు దిగామన్నారు. ఎన్ని సార్లు ఆందోళనలు చేసినా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు. పరిహారం అందే వరకు ఎన్ని రోజులైనా దీక్షలు కొనసాగుతూనే ఉంటాయని చెప్పారు. ప్రభుత్వం వెంటనే దిగవచ్చి రైతులకు పరిహారం చెల్లించాలని సీతారాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, జగదీష్, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, భరణికాన ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

విజయనగరం : వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ప్రభుత్వం ఇస్తున్న పింఛన్‌ను రెట్టింపు చేసినందుకు కృతజ్ఞతగా 11వ వార్డు పింఛన్‌లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలా భిషేకం నిర్వహించారు. ముఖ్యమంత్రి తీసు కున్న పింఛన్ రెట్టింపు నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజ్జపు ప్రసాద్, 11వ వార్డు కౌన్సిలర్ చెన్నా రూపవాణి పాల్గొన్నారు.

# పల్లెకు పోదాం ఛలో..ఛలో...



మధురవాడ : గ్రామీణ ప్రాంతాలలో ఏడాదికొకసారి అత్యంత ఉత్సహంగ జరుపుకొనే తెలుగువారికి సొంతమైన సంక్రాంతి పండుగ సందర్భంగా వలసవొచ్చిన కుటుంబాలు పల్లెసీమ తో అనుబంధంవున్నవారు పిల్లా పాపలతో శనివారాము తరలివెళ్లారు . శ్రీకాకుళం, విజయనగరం, జిల్లాలకు వేర్వేరుప్రాంతాలు బయలు దేరారు ఒకేసారి అధికసంఖ్యలో ప్రజలు బయలుదేరడంతో బస్సులు కిక్కిరిసిపోవడంతో అవస్తలుపడవలసి వొచ్చింది . దీనిని ఆసరాగా తీసుకొని జాతీయ రహదారిపై ప్రైవేట్ వాహనాలు తమ ఇష్టానుసారముగా చార్జీలు పెంచేసి పరాయణికులను దోచుకున్నారు. నిత్యం అధిక జనాభాతో కిటకిటలాడే మధురవాడ, పి ఎం పాలెం, మిధిలాపురి వుడా కాలనీ తదితర కాలొనీల్లో ప్రజలు పల్లె బాట పట్టడంతో బోసిపోయాయి.

# పింఛన్ రెట్టింపు చేయడం అభినందనీయం

## మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ

విజయనగరం : వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు కొత్త సంవత్సరంలో రెట్టింపు సంతోషాన్ని కలిగిస్తూ పింఛన్ మొత్తాన్ని రెట్టింపు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. శనివారం ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. పింఛన్ లబ్ధిదారులకు రెట్టింపు భరోసా అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పింఛన్‌దారులందరూ అండగా ఉండాలన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేద ప్రజల కంటనీరు తుడిచే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీసుకుని అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెడుతూ సమర్ధవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రేయింబవళ్లు కష్టపడుతూ రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరిపాలన అందిస్తున్నారన్నారు.

# అనకాపల్లిలో జనసేన పాదయాత్రకు విశేష స్పందన



అనకాపల్లి : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో ఇచ్ఛాపురం నుంచి తుని వరకు జనసేన పార్టీ కార్యకర్త తేనె నాగేషు నిర్వహిస్తున్న పాదయాత్ర శనివారం అనకాపల్లి చేరుకుంది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం సుంకరమెట్ట వద్ద నాగేషుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ నుంచి జనసేన నాయకులు సీతారాం పార్టీ శ్రేణులతో కలిసి నాగేషుకు సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. ఇదే సందర్భంగా జనసేన ఎన్నికల గుర్తు అయిన గాజుగ్లాసు ను ఓటర్లకు పరిచయం చేస్తూ ముందుకు సాగారు. అనకాపల్లి నియోజకవర్గం సరిహద్దు వరకు పాదయాత్ర పెద్ద ఎత్తున సాగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, మళ్ల రాజా, దాడి పరదేశి నాయుడు, గల్లా వినోద్, మళ్ల రాజా, రాజనాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ కేంద్రాల్లో గోపూజలు

విజయనగరం: సంక్రాంతి సంబరాలను పునస్కరించుకుని టి.టి.డి.కళ్యాణమండపంలో శనివారం హిందూధర్మప్రచార పరిషత్ గోమాతకు నూతన వస్త్రాలు సమర్పించి ప్రదక్షణలు చేసి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు నరసిహాచార్యులు, ప్రాగ్రాం అధికారి జె.శ్యామ సుందర్ మాట్లాడుతూ జిల్లాఓ ఈ కార్యక్రమం 10 కేంద్రాల్లో నిర్వహించామన్నారు.

# పోలీసులకు వాహన యోగం

## 15 వాహనాలు ప్రారంభం



విజయనగరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవలను ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు నూతన వాహనాలను అందజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాకు 15 నూతన పోలీసు వాహనాలను కేటాయించడం జరిగిందని జిల్లా ఎస్పీ జి.పాల రాజు తెలియజేశారు. వాహనాలను శనివారంనాడు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.పాలరాజు జెండా ఊపి ప్రారంభించారు. పోలీసు స్టేషన్‌ల అధికారులకు అందజేయడం జరుగుతుందన్నారు. వీటిలో ఇన్నోవా వాహనం, ఒక టుఫాన్ వాహనం, 2 బొలోరో వాహనాలు, 11ఎం.టి.యు.వి వాహనాలు ఉన్నాయి. విజయనగరం 1వ పట్టణం పోలీసు స్టేషన్‌కు,విజయనగరం 2వ పట్టణం పోలీసు స్టేషన్, ఎస్.కోట , జామి, బొబ్బిలి రామభద్రపురం పార్వతీపురం రూరల్ చినమేరంగి పోలీసు స్టేషన్‌లకు ఒక్కొక్కటి వాహనాలను జిల్లా ఎస్పీ అందజేశారు. జిల్లా హెడ్ క్వాటర్‌లో 4 వాహనాలను ఉంచడంజరిగిందన్నారు. ఎక్కడైనా ఎదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఈ వాహనాలను ఉపయోగించుకొని త్వరితగతిన గమ్యస్థానాలను చేరుకొని ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు వీలవుతుందని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు, క్షతగాత్రులను తక్షణ వైద్య సహాయం అందించేందుకుఉపయోగిస్తామన్నారు. అలాగే జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్‌లకు కంప్యూటర్ పరికరాలను, జెరాక్స్ మెషిన్‌లను, స్కానర్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, ఒఎస్‌డి జె. రామ్మోహన రావు, పార్వతీపురం ఎఎస్పీ సుమిత్ గరుడ్ ఐపిఎస్., బబ్బిలిఎఎస్పీ గౌతమీ శాలీ, విజయనగరం డిఎస్పీ డి.సూర్య శ్రావణ్ కుమార్, విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్సీ మరియు ఎస్టీ సెల్ డిఎస్పీలు టి.త్రినాథ్, గురుమూర్తి, మహిళా పిఎస్ డిఎస్పీ కె. కుమార స్వామి, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, స్పెషల్ బ్రాంచ్ సిఐలు వై.వి. శేషు, జి.రామకృష్ణ, ఎస్.కోట సిఐ బి. వెంకటరావు, విజయనగరం రూరల్ సిఐ రమేష్, భోగాపురం సిఐ శ్రీహరిరాజు,గజపతినగరం సిఐ విద్యాసాగర్, విజయనగరం 2వ పట్టణ సిఐ బి.వి.జె. రాజు, విజయనగరం 1వ పట్టణ సిఐవి. చంద్రశేఖర్, చీపురుపల్లి సిఐ శ్యామల రావు, కొత్తవలస సిఐ ఆర్. శ్రీనివాసరావు, ఎల్విన్‌పేట సిఐ శ్రీనివాసరావు, పార్వతీపురం సిఐ రాంబాబు, బబ్బిలి రూరల్ సిఐ ప్రసాదరావు, బబ్బిలి సిఐ మోహనరావు, కొఠియా ఐ.ఆర్. వి.రమణారావు, ఆర్ఐలు శ్రీహరిరావు, రామకృష్ణ, రమేష్, శంకర రావు, డిసిఆర్‌బి ఎస్ఐలు సుంకరిఅప్పారావు, రామకృష్ణ,వివిధ పోలీసు స్టేషనులకు చెందిన ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# రైతన్నలకు నూతన జవసత్వాలందిస్తాం

కాల్వ నీరు రైతు పొలంలోకి వచ్చినప్పుడు ఫలితం వస్తోందన్నారు. ఒకటిన్నర రెట్లకు ఆదాయం లభించనప్పుడే రైతు చిరునవ్వుతో ఉంటాడు అని పేర్కొన్నారు. పప్పులు, నూనెగింజల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దిశగా ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. రైతు ఆదాయం రెట్టింపు చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.

**ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ బీజేపీ లక్ష్యం**

యూపీఏ పదేళ్ల పాలనలో పూర్తిగా అవినీతితో సాగితే.. తమ నాలుగున్నరేళ్ల పాలనలో అవినీతికి తావులేకుండా పరిపాలనను అందించామని మోదీ తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ అన్నది బీజేపీ లక్ష్యమన్న మోదీ.. ఆ లక్ష్యంగానే నిరంతర కృషి జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అన్నది కేవలం సర్కార్ వల్లే సాధ్యం కాదు. ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే అందరి అభివృద్ధి సాకారమౌతోందన్నారు. 10 శాతం ఈబీసీల రిజర్వేషన్లు నవ భారతం విశ్వాసాన్ని మరింత పెంచుతాయన్నారు. సామాజిక న్యాయం దిశగా ఈబీసీల రిజర్వేషన్లు చారిత్రక ప్రయత్నమని మోదీ చెప్పారు. అందుకోసం మొదటిసారి ఆర్థిక వెనుకబాటు ఆధారంగా రిజర్వేషన్లు కల్పించామని పేర్కొన్నారు. ఉన్న రిజర్వేషన్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈబీసీలకు 10 శాతం కోటా కల్పించామని తెలిపారు. ఈ నిర్ణయంతోనే సమస్య మొత్తం పరిష్కారమవుతోందని చెప్పలేను.. కానీ ఇది తొలి అడుగు అని పేర్కొన్నారు. కొంతమంది కావాలని కోటాపై దుష్ప్రచారం చేస్తున్నారు.. వారివి వృథా ప్రయాసలు అని అన్నారు.

ఈ దేశ యువత శక్తి సామర్థ్యాలను పెంపొందించేందుకు ఎంతో పని చేయాలని మోదీ సూచించారు. గడిచిన నాలుగున్నరేళ్లుగా తమ ప్రభుత్వం ఆ ప్రయత్నమే చేస్తోందని మోదీ తెలిపారు. అద్భుతాలు చేయగల శక్తి సామర్థ్యాలు భారత యువత సొంతమని చెప్పారు. ఈ దేశ ఆర్థిక, సామాజిక స్థితిగతులు యువతకు తెలుసన్నారు మోదీ.

# కృష్ణా నదిపై ఐకానిక్ వంతెన

0.48కి.మీ.ల భాగాన్ని ఐకానిక్‌గా నిర్మిస్తారు. ఈ భాగంలో యోగ భంగిమను పోలిన విధంగా పైలాన్ ఉంటుంది. దీనిని వంతెనతో అనుసంధానిస్తూ రెండు పక్కలా తీగల అమరిక ఉంటుంది. ఈ పైలాన్ ఎత్తు 170 మీటర్లు. ఆరు వరుసలుగా నిర్మిస్తారు. రెండు పక్కలా 2.5 మీటర్ల వెడల్పైన నడకదారి ఉంటుంది. నిర్మాణానికి పైల్ ఫౌండేషన్ వేస్తారు. ఈ వంతెనతో హైదరాబాద్, జగదల్‌పూర్ జాతీయ రహదారులు అమరావతితో అనుసంధానమవుతాయి. ఆ రెండు ప్రాంతాల నుంచి 40 కి.మీ.ల దూరంతో పాటు విజయవాడలో ట్రాఫిక్ కూడా తగ్గుతుంది. 2 గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది.

రాజధాని తాగునీటి అవసరాలకు రూ.745.65 కోట్లతో నిర్మించే వ్యవస్థలో భాగంగా మంతెన సత్యనారాయణరాజు ప్రకృతి ఆశ్రమం వద్ద 13 మీటర్ల చుట్టు కొలత కలిగిన రెండు ఇన్‌టేక్ బావులు నిర్మిస్తారు. కృష్ణాయపాలెం వద్ద 190ఎంఎల్‌డీ సామర్థ్యంగల నీటి శుద్ధి కేంద్రం, 64ఎంఎల్ సామర్థ్యం గల... పాక్షికంగా భూగర్భంలో ఉండే... శుద్ధజల రిజర్వాయర్, క్లియర్ వాటర్ పంప్ ఏర్పాటవుతాయి. నీటి పంపిణీ కేంద్రం వద్ద పాక్షికంగా భూగర్భంలో ఉండే 8 రిజర్వాయర్లు, ఏడు ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లు నిర్మిస్తారు. 1500-2000మి.మీ.ల చుట్టుకొలత కలిగిన 45కి.మీ.ల పొడవైన క్లియర్ వాటర్ రింగ్ మెయిన్ (పంపింగ్ మెయిన్) నిర్మిస్తారు. దీని నుంచి ఈ కేంద్రాలకు 58 కి.మీ.పొడవైన పైప్‌లైన్లు (500 నుంచి 1500 మి.మీ.ల చుట్టుకొలత కలిగిన) వేస్తారు.

**ల్యాండ్ పూలింగ్‌కు రైతుల సహకారం**

కృష్ణా జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. అమరావతి రైతులు సహకరించినట్లు సహకరిస్తే ఇబ్రహీంపట్నంలోనూ ల్యాండ్‌పూలింగ్‌కు సిద్ధమన్నారు. అమరావతి రైతులను స్ఫూర్తిగా తీసుకోడానికి సిద్ధమేనా అని ప్రశ్నిస్తే రైతుల నుంచి పెద్ద ఎత్తున సానుకూల స్పందన వచ్చింది. ఇబ్రహీపట్నం ప్రాంతంలో అద్భుతమైన నగరాన్ని నిర్మించుకుందామన్నారు. రాజధాని ప్రాంతం అభివృద్ధి చేయాలని పట్టుదలతో ఉన్నామని తెలిపారు.

# యూపీలో బీఎస్పీ

పంపకాల గురించి ప్రకటన చేశారు. మాయావతి మాట్లాడుతూ.. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇది దేశ రాజకీయాల్లో సరికొత్త విప్లవానికి దారి తీస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. యూపీలో మొత్తం 80 లోక్‌సభ స్థానాలుండగా బీఎస్పీ 38 స్థానాల్లో, ఎస్పీ 38 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. మిగతా నాలుగు సీట్లను ఇతర పార్టీలకు వదిలినట్లు ఆమె తెలిపారు. అమేథి, రాయ్‌బరేలి స్థానాలను కాంగ్రెస్ కోసం విడిచిపెట్టినట్లు చెప్పారు.

దేశ ప్రజల ప్రయోజనాల కోసమే పొత్తు పెట్టుకుంటున్నాం. ఈ పొత్తు రెండు పార్టీల ప్రయోజనాల కోసం కాదు. భాజపాకు సమాధానం చెప్పేందుకు ఇదొక చారిత్రక సమావేశం. కోట్లాదిమంది ప్రజలు కేంద్రంలోని భాజపాపై అసంతృప్తిగా ఉన్నారు. రైతులు, నిరుద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. సమాజంలోని కోట్ల మందిని కాపాడేందుకే ఈ పొత్తు. 1993లో బీఎస్పీ చీఫ్ కాన్షీరామ్, ములాయం సింగ్ యాదవ్ కలిసి యూపీ ఎన్నికల్లో పోటీ చేసి ఘన విజయం సాధించారు. ఇప్పుడు మేం కూడా అదే స్ఫూర్తితో కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నాం. ఎస్పీ-బీఎస్పీ పొత్తు పేదలు, కార్మికులు, యువత, మహిళలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, మైనార్టీల కోసమే అని మాయవతి స్పష్టం చేశారు.

గతంలో కాంగ్రెస్ బోఫోర్స్ కుంభకోణం వల్ల అధికారాన్ని కోల్పోతే.. ప్రస్తుతం భాజపా రఫేల్ వల్ల అధికారాన్ని కోల్పోయే పరిస్థితి తెచ్చుకుంది. ఒకప్పుడు కాంగ్రెస్ హయాంలో అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తే.. ప్రస్తుతం భాజపా పాలనలో అధికారికంగా ప్రకటించకపోయినా అటువంటి పరిస్థితులే నెలకొన్నాయి అని ఆమె దుయ్యబట్టారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోకపోవడానికి గల కారణాలను మాయావతి వివరించారు.

# సబ్ కా సాత్.. సబ్ కా వికాస్

ఇది సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. పాకిస్థాన్, భారత్ పరస్పరం యుద్ధం చేసుకోకూడదని, మనం పోరాడాల్సింది పేదరికంపై అని మోదీ చెప్పిన మాటలను నేను మరోసారి గుర్తు చేస్తున్నాను. ఈ విధానాన్ని భారత్ పాటిస్తోంది. ప్రభుత్వం ఈ దిశగానే దేశంలో వ్యవసాయ, గృహనిర్మాణ రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చింది. 2014లో మేము అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో భారీ ఉగ్రదాడి ఒక్కటి కూడా జరగలేదు. ఈ ఐదేళ్లలో దేశం శాంతి, భద్రతలతో ఉందన్న విషయాన్ని ప్రజలకు మనం గుర్తు చేయాలి. ఎన్డీఏ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా నమోదు కాలేదు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో మోదీ పనిచేస్తున్నారు. మన ప్రభుత్వ సంస్కరణలు కొనసాగాలి. దేశంలో ఉగ్రదాడులు జరగకుండా చేయడం, అవినీతి లేకపోవడం అనే రెండు అంశాలు ఎన్డీఏ ప్రభుత్వ గొప్ప విజయాలుగా చెప్పుకోవచ్చు అని నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు.

# మహానేత వైఎస్సార్‌కు జగన్ నివాళి

వైఎస్ జగన్ శుక్రవారం పులివెందులలోని స్వగృహానికి చేరుకున్న విషయం తెలిసిందే. ఇక శనివారం పర్యటనలో భాగంగా తొలుత పులివెందుల సీఎస్‌ఐ చర్చిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన వైఎస్ జగన్.. అనంతరం చక్రయ్యపేట మండలంలోని వీరన్నగట్టుపల్లిలో గల గండి వీరాంజనేయస్వామి క్షేత్రాన్ని దర్శించుకున్నారు.

ప్రజాసంకల్పయాత్ర ప్రారంభానికి ముందు వైఎస్ జగన్ తిరుమల శ్రీవారిని, అమీన్ పీర్ దర్గాను దర్శించిన సంగతి తెలిసిందే. అయితే 14 నెలల పాటు కొనసాగిన పాదయాత్ర విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో ఆయన మొక్కులు చెల్లించుకునేందుకు సంకల్పించుకున్నారు. శుక్రవారం అమీన్ పీర్ దర్గాను దర్శించుకున్న ఆయన.. శనివారం వీరాంజనేయస్వామి క్షేత్రం, సీఎస్‌ఐ చర్చిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరగా ఇడుపులపాయలోని తన తండ్రి, మహానేత వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ విజయమ్మ, సోదరి షర్మిల, సతీమణి భారతి రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్ జగన్ నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా పులివెందులలో దారిపొడవునా వైఎస్ జగన్‌కు అభిమానులు ఘనస్వాగతం పలికారు. జై జగన్.. జోహార్ వైఎస్సార్ నినాదాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది.

# తూ.గో జిల్లా 'దేశా'నికి కంచుకోట

పథకాల ద్వారా లబ్ది పొందిన 70 శాతం మంది టీడీపీకి అనుకూలంగా ఉన్నారని చినరాజప్ప పేర్కొన్నారు. కోడి పందాల అంశం కోర్టు పరిధిలో ఉందని, కోడి పందాలను ప్రభుత్వం ప్రోత్సహించదని తెలిపారు. సంప్రదాయాలను గౌరవిస్తామని, ప్రజలందరూ సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని చినరాజప్ప ఆకాంక్షించారు.

# చంద్రబాబుకు భయం పట్టుకుంది

హత్యాయత్నం కేసును ఎన్ఐఏకు ఇస్తే చంద్రబాబుకు ఎందుకు భయమని ప్రశ్నించారు. చంద్రబాబు జీవితమంతా హత్యా రాజకీయాలేనని దుయ్యబట్టారు. ప్రతిపక్షనేతపై జరిగిన హత్యాయత్నం కేసును ఎన్ఐఏ విచారణ చేపట్టడంపై ఏపీ ప్రభుత్వానికి అభ్యంతరాలు ఉన్నాయని సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాశారు. దాడి కేసును ఎన్ఐఏకు అప్పగించడం సరికాదనీ, ఎన్ఐఏ విచారణను రీకాల్ చెయ్యాలని కోరారు. శ్రీనివాసరావుని వారం రోజులపాటు ఎన్ఐఏ కస్టడీకి అప్పగిస్తూ ఎన్ఐఏ కోర్టు న్యాయమూర్తి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

# విజయభాను

## సంపాదకీయం

## సీబీఐపై నీలినీడలు

దేశంలోని ప్రధానమైన దర్యాప్తు సంస్థపై నీలినీడలు ప్రసరించడం కొత్త కానప్పటికీ, ఈ వ్యాధి ముదిరిపోవడం, రాజకీయ నాయకత్వంపై కూడా అనుమానాలు ప్రసరించడం తీవ్ర ఆందోళనకరం. సీబీఐ కేంద్రంగా దాదాపు మూడు నెలలుగా నెలకొన్న పరిణామాలు ఈ సంస్థ ప్రతిష్ఠను పూర్తిగా దిగజార్చాయి. అలోక్ వర్మను హఠాత్తుగా సీబీఐ డైరెక్టర్ పదవి నుంచి తప్పించడం వివాదాస్పదమైంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయన మళ్ళీ బాధ్యతలు చేపట్టారు. ఆ వెంటనే ప్రధాని నేతృత్వంలోని కమిటీ ఆయనను బదిలీ చేయడం తాత్కాలిక డైరెక్టర్ మళ్ళా బాధ్యతలు చేపట్టం వేగంగా జరిగిపోయాయి. అలోక్‌వర్మ నిర్ణయాలను తాత్కాలిక డైరెక్టర్ అతివేగంగా మార్చాడు. మళ్ళా అలోక్‌వర్మ బాధ్యతలు చేపట్టిన కొద్దికాలంలోనే గత బదిలీలు చేపట్టాడు. ఈయన తీసుకున్న నిర్ణయాలను ఇప్పుడు మళ్ళా తాత్కాలిక డైరెక్టర్ రద్దు చేశాడు. దేశంలోనే కీలకమైన దర్యాప్తు సంస్థలో చిన్నపిల్లల ఆటలాగా వ్యవహరించడం తీవ్ర అభ్యంతరకరం. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బయి ఏండ్ల తర్వాత కూడా వ్యవస్థలు ఇంకా కుదుటపడలేదా? లేదా స్థిరపడిన వ్యవస్థలను నిర్వీర్యపరుస్తున్నారా? ఇది సీబీఐలోని గ్రూపుల వివా దం కాదనీ, సీబీఐ స్వతంత్రంగా పనిచేయకుండా రాజకీయ నాయకత్వం అడ్డు తగులుతున్నదని ఆరోపణలు బలంగా ఉన్నాయి. సీబీఐకి, రాజకీయ నాయకత్వానికి మధ్య వివాదమైతే దానిని ఇంకా తీవ్రమైన విషయంగా పరిగణించాల్సిందే. ఒక్క సీబీఐ మాత్రమే కాదు, అనేక వ్యవస్థలు నిర్వీర్యమై పోతున్నాయనే ఆరోపణలు ఇటీవలికాలంలో వస్తున్నాయి. ఈ పరిస్థితికి రాజకీయ నాయకత్వమే బాధ్యత వహించక తప్పదు. సీబీఐ డైరెక్టర్‌గా ఉన్న అలోక్ వర్మ రెండవ స్థానంలో ఉన్న కీలక అధికారి రాకేశ్ ఆస్తానాపై చర్య తీసుకోవాలని భావించడంతో సీబీఐలో సంక్షోభం పతాకస్థాయికి చేరుకున్నది. రాకేశ్ ఆస్తానా గుజరాత్‌కు చెందిన అధికారి. రాజకీయ నాయకత్వానికి సన్నిహితుడనే అభిప్రాయం ఉన్న ది. అతడిపై అవినీతి ఆరోపణలకు సంబంధించి ఎఫ్ఐఆర్ దాఖలైంది. అయితే ఉన్నతాధికారి కను క అతడిని అరెస్టు చేయడానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. ఇందుకు ప్రభుత్వ అనుమతిని కోరినప్పుడు, కేంద్ర ప్రభుత్వం నిరాకరించింది. ఈ క్రమంలో వర్మ, ఆస్తానా మధ్య పరస్పరం అవినీతి ఆరోపణలు సాగాయి. ప్రధాని సముదాయింప ప్రయత్నించినట్టు, సాధ్యం కాపోవడంతో ఇరువురిని బదిలీ చేసినట్టు కనిపిస్తున్నది. కానీ అలోక్ వర్మను తొలిగించినప్పటికీ, తమపై బురద పడకుండా కేంద్రం జాగ్రత్తగా పావులు కదిపిందనే ఆరోపణలున్నాయి. కేంద్రం అలోక్ వర్మను బదిలీ చేయడం ద్వారా తొలిగించడం లేదనే విధంగా వ్యవహరించింది. అలోక్ వర్మతో పాటు ఆస్తానా ను కూడా తొలిగించింది. కానీ ఇరువురిని తొలిగించిన తదుపరి పగ్గాలు తీసుకున్న తాత్కాలిక డైరెక్టర్ ఆస్తానాపై దర్యాప్తు జరుపుతున్న అధికారులను బదిలీ చేయడం గమనార్హం. దీన్నిబట్టి కేంద్రం తనకు వ్యతిరేకంగా ఉన్న అలోక్ వర్మను తొలిగించి, తమకు ఆప్తుడైన ఆస్తానాను కాపాడుకున్నదనే అభిప్రాయానికి ఆస్కారం ఏర్పడ్డది. కేంద్రంలోని ఒక కీలక నాయకుడిపై ఉన్న ఆరోపణలపై దర్యాప్తు పట్ల అలోక్ వర్మ ఆసక్తి ప్రదర్శించాడనేది ఒక కథనం. బీహార్‌కు చెందిన ఒక రాజకీయ నాయకుడిని ఇబ్బంది పెట్టడానికి సీబీఐని సాధనంగా వాడుకోవాలనే కుట్రకు అలోక్ వర్మ సహకరించలేదని కూడా అనుకుంటున్నారు. రాఫెల్, బొగ్గు మొదలైన కుంభకోణాలపై దర్యాప్తు సాగుతున్న దశలో అం దుకు సంబంధించిన అధికారులపై ఒత్తిళ్ళు పెరిగాయని తెలుస్తున్నది. అలోక్ వర్మ, రాకేశ్ ఆస్తానా వివాదంలో దోషమెవరిదైనా సీబీఐ ప్రతిష్ఠ మసకబారుతున్నది. సీబీఐ డైరెక్టర్లపై ఆరోపణలు రావడం ఇది మొదటిసారి కాదు. రంజిత్ సిన్హా పలు కేసులలో నిందితులకు తోడ్పడ యత్నించాడని, దర్యాప్తుల్లో జోక్యం చేసుకున్నాడని వచ్చిన ఆరోపణలు ప్రాథమికంగా నమ్మదగినట్టుగా ఉన్నాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడ్డది. ఆయనను 2జీ టెలికం కేసుల నుంచి దూరంగా ఉండాలని ఆదేశించింది. ఈడీ దర్యాప్తులో ఉన్న మాంసం వ్యాపారి మొయిన్ ఖురేశీతో సంబంధాలు ఉన్నందుకు ఏపీసింగ్‌పై కేసులు ఉన్నాయి. ఇదే కేసుకు సంబంధించి సీబీఐలోని ఒక దర్యాప్తు అధికారి అరెస్టయ్యాడు. సీబీఐలో అవినీతి పెరిగిపోవ డం ఒక విషయమైతే, నిజాయితీ గల అధికారులపై రాజకీయ ఒత్తిడులు ఉండటం రెండవ అంశం. రాజకీయ నాయకులు తమ అనుకూలమైన వ్యక్తులను నియమించుకోవడం వల్లనే సీబీఐకి పంజరంలోని చిలుక అనే ముద్ర పడ్డది. ఈ రెండు జాడ్యాలకు అంతిమంగా బాధ్యత వహించాల్సింది రాజకీయ నాయకత్వమే.

## పండగల దృష్ట్యా ముమ్మర గస్తీ : జిల్లా ఎస్పీ జి.పాలరాజు



విజయనగరం: సంక్రాంతి పండగ సందర్భంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవడానికి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ జి. పాలరాజు నశ్రీవప్త్రశ్రీనెఱ. మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని శనివారం విజయనగరం ఆర్మ్‌డ్ రిజర్వు సమావేశ మందిరంలో నిర్వహించారు. ఆదేశించారు. పండగ దృష్ట్యా ప్రజలం దరూ వారి సొంత గ్రామాలకు వెళ్ళడం వలన ఆర్‌టిసి కాంప్లెక్సులలో,రైల్వే స్టేషన్‌లలోనూ ప్రమాణీకుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని, ప్రయాణీకులకు ఎటువంటి ఆటంకం లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. నిత్యం ముఖ్యకూడళ్లలో వాహనాల తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎల్.హెచ్.ఎం.ఎస్ ద్వారా తాళం వేసి ఉన్న ఇల్లను గుర్తించివాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని. రాత్రి మరియు పగటిపూట గస్తీ ఏర్పాటు చేయాలని మఫ్టీ సిబ్బందిని నియమించి అనుమానస్పద వ్యక్తుల కదలికలను గుర్తించి, నేరాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.అను క్షణం సి.సి కెమేరాలను పర్యవేక్షణ చేయాలని కోరారు. కోడి పందేలు, పొట్టేల్ల పందేళ్లు, పేకాట మెదలగు విజరగకుండా ముందస్తు సమాచారాన్ని సేకరించి అట్టి చర్యలు జరగకుండా తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం, గత మాసంలో నమోదు అయిన, దర్యాప్తులో ఉన్న కేసులను, తీవ్రమైన మరియు చిన్న తరహా కేసులనుపోలీసు స్టేషన్ల వారిగా సమీక్షించి, కేసులు దీర్ఘకాలంగా దర్యాప్తులో ఉండుటకు గల కారణాలను సంబంధిత పోలీసు అధికారులను అడిగి తెలుసుకొని, ఆయా కేసులలో చేపట్టాల్సిన చర్యల గురించి పోలీసు అధికారులకు జిల్లాఎస్పీ శ్రీ జి.పాలరాజు తగిన సూచనలు, సలహాలను ఇచ్చి, మార్గ నిర్దేశం చేసారు. పోలీసు సిబ్బంది, అధికారులు ఎవ్వరైనా క్రమ శిక్షణ ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను జిల్లా ఎస్పీ హెచ్చరించారు. అనంతరం ఉత్తమప్రతిభ కనబరిచిన సిబ్బందికి మరియు పోలీసు అధికారులకు బహుమతులను ఇచ్చి ప్రోత్సహించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు, ఒఎస్‌డి జె. రామ్మోహన రావు, పార్వతీపురం ఎఎస్పీ సుమిత్ గరుడ్ ఐపిఎస్., బొబ్బిలిఎఎస్పీ గౌతమీ శాలీ, విజయనగరం డిఎస్పీ డి.సూర్య శ్రావణ్ కుమార్, విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్సీ మరియు ఎస్టీ సెల్ డిఎస్పీలు టి.త్రినాథ్, గురుమూర్తి, మహిళా పిఎస్ డిఎస్పీ కె. కుమార స్వామి, ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, స్పెషల్ బ్రాంచ్ సిఐలు వై.వి. శేషు, జి.రామకృష్ణ, ఎస్.కోట సిఐ బి. వెంకటరావు, విజయనగరం రూరల్ సిఐ రమేష్, భోగాపురం సిఐ శ్రీహరిరాజు, గజపతినగరం సిఐ విద్యాసాగర్, విజయనగరం 2వ పట్టణ సిఐ బి.వి.జె. రాజు, విజయనగరం 1వ పట్టణ సిఐ వి. చంద్రశేఖర్, చీపురుపల్లి సిఐ శ్యామల రావు, కొత్తవలస సిఐ ఆర్. శ్రీనివాసరావు, ఎల్విన్‌పేట సిఐ శ్రీనివాసరావు, పార్వతీపురం సిఐ రాంబాబు, బొబ్బిలి రూరల్ సిఐ ప్రసాదరావు, బబ్బిలి సిఐ మోహనరావు, కొఠియా సిఐ.ఆర్.వి.రమణారావు, ఆర్ఐలు శ్రీహరిరావు, రామకృష్ణ, రమేష్, శంకర రావు, డిసిఆర్‌బి ఎస్ఐలు సుంకరిఅప్పారావు, రామకృష్ణ,వివిధ పోలీసు స్టేషనులకు చెందిన ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బంది కష్టాలు తీర్చేదెవ్వడు.....

అరకు: అరకులోయ మన్యం వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న 2017 బ్యాచ్ కాంట్రాక్ట్ వైద్యసిబ్బందికి నేటికి పది నెలలు అవుతున్న పాడేరు ట్రెజరీ అధికారుల వేతనాలు చెల్లించక పోవడంతో 2017 బ్యాచ్ హెల్త్ అసిస్టెంట్స్. ఎ.ఎన్.ఎమ్‌లు, ఫార్మసిస్టులు, స్టాఫ్ నర్సులు, కన్నీరు మున్నీరు అవుతున్నారు. మన్యంలో అన్ని ట్రెజరీల్లో వేతనాలు చెల్లించారు కేవలం పాడేరు ట్రెజరీకి సంబందించిన ఆరోగ్య సిబ్బందికె ట్రెజరీ అధికారులు వేతనాలు చెల్లించక పోవడం వల్ల ఆరోగ్య సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. అన్ని ట్రెజరీల్లో ఆరోగ్యశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి ఇచిన ఓరల్, మరియు ప్రొసెసింగ్ ఆర్డర్‌తో వేతనాలు చెల్లించారు అయితే పాడేరు ట్రెజరీ అధికారులు మాత్రం వేతనాలు చెల్లించకుండా ఇది తెండి అది తెండి అని ఆరోగ్య సిబ్బందికి ముప్పు తిప్పలు పెడుతున్నారు అసలు మిగతా ట్రెజరీల్లో వేతనాలు చెల్లించడం ఏంటి పాడేరు ట్రెజరీలో వేతనాలు చెల్లించక పోవడం ఏంటి అని పలువురు ఉద్యోగులకు సందేహంగా ఉంది దీని బట్టి చూస్తే పాడేరు ట్రెజరీ అధికారులు మాత్రం కాసులకు కక్కుర్తి పడి ఆయా శాఖల ఉద్యోగులకు వేతనాలు వేస్తున్నారు కాసులీవ్వని ఆరోగ్య సిబ్బందికి వేతనాలు ఇవ్వటం లేదని పలువురికి పక్క అనుమానం. దీని విషయమై ఉన్నత మరియు జిల్లా ఆరోగ్యశాఖ అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చెయ్యలని పలువురి ఆరోగ్య సిబ్బంది కన్నీరు మున్నీరు అవుతున్నారు.

## మండలంలో సమస్యలపై
## వినతపత్రం అందజేసిన జనసేన నాయకులు



యు కొత్తపల్లి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మండలంలో పలు సమస్యలపై జనసేన నాయకులు సైనికులు కొత్తపల్లి మండల రెవెన్యూ కార్యాలయంలో వాక తిప్ప వీఆర్వోకి వినత పత్రాన్ని అందజేశారు మండలంలో ఉన్నటువంటి సమస్యలను తక్షణమే పరితక్షణమే ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కోరారు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు మండలంలోని సమస్యలపై విన్న పత్రాలు అందజేశామని తెలిపారు మాజీ ఎమ్మెల్యే అనిసెట్టి బుల్లబ్బాయి రెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రధాన సమస్య అయిన తాగునీటి పై ప్రభుత్వం శ్రద్ధ వహించాలని మండలానికి వారానికి రెండు మూడు రోజులు మాత్రమే మంచినీరు సరఫరా అవుతుందని అనుక్షణం ఏదో ఒక రిపేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తక్షణమే ప్రభుత్వం అధికారులు దీనిపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాజీ ఎమ్మెల్యే అనిశెట్టి బుల్లా బైరెడ్డి తెలగంశెట్టి వెంకటేశ్వరరావు జనసేన సోషల్ జస్టిస్ జిల్లా సభ్యులు కంబాల దాసు జనసేన మహిళా విభాగం చల్లా లక్ష్మి పల్లేటి బాపన్నదొర తెప్పల మల్లిబాబు బండి సీతయ్య కాపు అల్లు మల్లు కృష్ణార్జున రావు రాంబాబు విజయ్ కుమార్ కంచుమర్తి స్వామి నాయకులు జన సైనికులు పాల్గొన్నారు

## మంత్రి అయ్యన్న, ఎంపి శ్రీనివాసరావు విస్తృత పర్యటన



సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

నాతవరం : రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి ఎంపి అవంతి శ్రీనివాసరావు శనివారం మంలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా నాతవరం పిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన సోలార్ సిస్టమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మంత్రి నర్సీపట్నం నియోజకవర్గంను అభివృద్ధి చేశారన్నారు. అలాగే నర్సీపట్నం నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు మైన్స్ డిపార్టుమెంట్ ద్వారా జిల్లా మినరల్ ఫండ్ నుంచి రూ.20.22లక్షలతో నియోజకవర్గంలో ఉన్న పిహెచ్‌సిలకు సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఏర్పాటు చేసిన ఘనత మంత్రి అయ్యన్నకే చెందుతుందన్నారు. మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని మాట ఇచ్చానని, దానిలో భాగంగానే ఆసుపత్రిలో ఉన్న వచ్చిన రోగులకు కూర్చోవడానికి షెడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. జిల్లా మినరల్ ఫండ్ నుంచి నాతవరం పిహెచ్‌సికి కొత్తగా రూ.6 లక్షలతో ఆపరేషన్ థియేటర్ నిర్మించేందుకు నిధులు మంజూరు చేస్తా మన్నారు. వృద్దులు సాయంత్రం వేళ ప్రశాంతంగా కూర్చునేందుకు వీలుగా జిల్లా కలెక్టర్ రూ.8లక్షలు పార్కు నిర్మాణానికి ఇవ్వడం జరిగిందని, ఆ నగదుతో ఆసుపత్రి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ప్రశాంత వాతావరణం ఉండేలా పార్కును నిర్మించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు ఆదేశించారు. ప్రభుత్వం పింఛన్‌దారులకు సంక్రాంతి పండుగ తీపి కబురు తెప్పిదన్నారు. వృద్దులు, వికలాంగ, వితంతు వులకు, డప్పుకళాకారులు, హిజ్రాలకు, కిడ్నీ బాధితులకు, చర్మకారులకు అదనంగా రెట్టింపు పింఛన్ ఇస్తుందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 54లక్షల పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని, అదనంగా మరో 4లక్షల పింఛన్లు ప్రభు త్వం ఇవ్వనుందని చెప్పారు. ఈ పింఛన్ల ద్వారా రూ.15వేల 600 కోట్లు పింఛన్ల కోసం చెల్లిస్తున్నట్లు చెప్పారు. అనంతరం నాతవరం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. గన్నవరం వద్ద సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్య నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకట రమణ, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, ఆసుపత్రి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద 156వ జయంతి ఉత్సవాలు



విశాఖపట్నం : 38వ వార్డు యువమోర్చ వార్డు అధ్యక్షులు మంత్రి. సంతోష్ అధ్వర్యంలో శనివారం స్వామి వివేకానంద 156వ జయంతి ఉత్సవాలు వార్డులో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భారతీయ జనతా యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయుడు పాండ్రంకి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వివేకానందుడు రామకృష్ణ మఠం స్థాపించి తద్వారా భారత యువతకు దిశనిర్దేశం చేశారు. అందుకుగాను ఆయన సేవలకు భారతప్రభుత్వం ఆయన జన్మదినాన్ని భారత యువదినోత్సవంగా 1984లో ప్రకటించడం జరిగింది అని ఆయన చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి వార్డు ఉప అధ్యక్షులు ప్రసాద్ జగన్నాథం పద్మ కృష్ణవేణి, భాస్కర్ రాజీ రేణుక అభిషేక్ వార్డు కార్యదర్శి మరియు వార్డు సోషల్ మీడియా ఇన్చార్జ్ శ్రీనివాస్ పులిగి ఇంకా వార్డు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## పూడిమడకలో
## వివేకానంద జయంతి ఉత్సవాలు



అచ్యుతాపురం:భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన స్వామి వివేకానంద వంటి మహోన్నతమైన వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని స్వామి వివేకానంద యూత్ ఆర్గనైజేషన్ ప్రదాన కార్యదర్శి చోడిపల్లి అప్పారావు అన్నారు. శనివారం మండలంలో పూడిమడక గ్రామంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యూత్ సభ్యులతో కలిసి వృద్దులకు, వితంతువులకు చీరలు, దుప్పటలు విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ అద్యక్షులు చేపల వెంకట రమణ, సభ్యులు మేరుగు అప్పల నాయుడు, మేరుగు అప్పలరాజు, చోడి పల్లి పెంటయ్య, మేరుగు నాగూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అదో 'అరాచక' కూటమి

## ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్



లక్నో: దశాబ్దాలుగా రాజకీయ ప్రత్యర్థులుగా ఉన్న సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ కూటమిగా ఏర్పడి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు ప్రకటించడంపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నిశిత విమర్శలు చేశారు.

'కూటమి కావచ్చు, మహాకూటమి కావచ్చు. 2014 ఎన్నికల్లో కంటే బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించి తీరుతుంది' అని ఆయన లక్నోలో మాట్లాడుతూ అన్నారు.

ఎస్పీ, బీఎస్‌పీ కూటమితో గురుశిష్యులైన ప్రధాని మోదీ, అమిత్‌షాలకు నిద్రలేని రాత్రులు తప్పవంటూ మాయవతి, అఖిలేష్ ప్రకటించడంపై యోగి స్పందిస్తూ, బీజేపీకి వ్యతిరేకంగా ఎలాంటి విపక్ష కూటమి వచ్చినా అరాచకత్వం, అవినీతి, రాజకీయ అస్థిరత్వం తప్పవన్నారు. ఒకరితో ఒకరు ఎప్పుడూ మాట్లాడుకోని వాళ్లు మహాకూటమిగా ఏర్పడితే ఆరాచకత్వమే రాజ్యమేలుతుందని, అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయి రాజకీయ అనిశ్చితి తలెత్తుతుందని పేర్కొన్నారు.

## 14న సింహగిరిపై సంక్రాంతి సంబరాలు

### - భారీ ఏర్పాట్లుచేసిన సింహాచల దేవస్థానం
### - ముఖ్య అతిథులుగా పి.అశోక్ గజపతిరాజు, మంత్రి గంటా

సింహాచలం : సింహగిరిపై 14వతేదీ సోమవారం సంక్రాంత్రి సంబరాలు నిర్వహించడానికి దేవస్థానం అధికారులు సింహగిరిపై భారీ ఏర్పాట్లుచేస్తున్నారు .భోగి నాడు ఉ 5 :30 గంలకు ఆలయ అనువంశిక ధర్మకర్త పుసపాటి అశోక్ గజపతిరాజు మంత్రి గంటాశ్రీనివాసరావు ముఖ్య అతిధులుగా హాజరై సంబరాలు ప్రారంభించనున్నారు ఇందుకోసం దేవస్థానం అధికారులు పల్లెవాతావరణం ప్రతిభింభించేట్టు పూరి పాకలు ఎడ్ల బళ్ళు మట్టిపొయ్యలు చిన్న చిన్న గుడిసెలు సిద్దంచేశారు అంతేకాక సంబరాలలో భోగిమంటలు ధాన్యం రాసులు చెరుకుగడలు గంగిరెద్దులు డూడూబసవన్నలు హరిదాసులు తప్పెటగుళ్లు కోలాటం బిందెల డాన్సులు భరతనాట్యం రంగులహరివిల్లులు మొదల గునవి కనువిందుచేయనున్నాయి కనుక ప్రజలు యెవన్మందీ ఈ సంబరాల్లో పాల్గొని పల్లె వాతావరణం ఆస్వాదించి అప్పన్న ఆశీర్వాదం పొందాలని దేవస్థానం ఈఓకె. రామచంద్రమోహన్ కోరారు.

## శ్రీనివాస కళాశాలలో సంక్రాంతి సంబరాలు

కాట్రేనికొన : సంక్రాంతి పర్వదినం సందర్భంగా వేడుకలు వైభవంగా నిర్వహించారు. చెయ్యేరు శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ముగ్గుల పోటీలు పలువురిని ఆకట్టుకున్నాయి. గంగిరెద్దుల విన్యాసాలు గాలిపటం బోగిమంటాలుతో పాటు వివిధ రకాలసాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు ఈ సందర్భంగా జరిగిన సమావేశం ఉద్దేశించి మమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ తెలుగుదనం ఉట్టిపడేలా సంస్కృతి సంప్రదాయాలు సంక్రాంతి పండుగని ,ప్రస్తుత ఆధునిక సమాజంలో ఇటువంటి ఉత్సవాలు యువతలో ఆసక్తి ఉత్తేజాన్ని పెంచుతున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విజేతలకు బహుమతులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డివిఎస్ఎస్ వర్మ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ ముమ్మిడివరం సిఐ బి నాయక్ పాలక వర్గం సభ్యులు రమేష్ రాజా సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



అచ్యుతాపురం : పెన్షన్లు రెట్టింపు చేసి పేద ప్రజల ఆనందమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని టిడిపి నాయకులు కూండ్రపు వెంకునాయుడు అన్నారు .వృద్దులకు ,వితంతువులకు ,వికలాంగులకు తదితర పెన్షన్లు సీఎం చంద్రబాబు రెట్టింపు చేయడంతో శనివారం అచ్యుతాపురం లో మహిళలు చంద్రబాబు చిత్రపటానికి క్షిరాభిషేకం చేసి దీవించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమానికి,రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూనిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు




# దక్షిణంలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వాసుపల్లి





విశాఖపట్నం : విశాఖ దక్షిణంలో సంక్రాంతి సంబరాలు అంబ రాన్నంటాయి. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. హుషారుగా గాలిపటాలు ఎగురవేశారు.ఇందిరా ప్రియదర్శినీ మైదానంలో సంబరాలు జరిగాయి. హరిదాసుల కీర్తనలు, ఆధ్యాత్మికతను పంచాయి. చిన్నారుల సంప్రదాయ నృత్యాలు అలరించాయి. మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు.

హుషారుగా సంక్రాంతి పిండివంటలు చేస్తూ సందడి చేశారు. చిన్నా. పెద్ద అంతా కలిసిపోయి ఒకే కుటుంబంలా కలిసిపోయి భోగిమంటలు చుట్టూ తిరుగుతూ భోగభాగ్యాలందించాలని పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపు కున్నారు. ముగ్గుల, వంటల పోటీల విజేతలకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ బహుమతులు అందజేశారు. సంక్రాంతి పండుగను సిఎం చంద్రబాబు పేదల సంబరాల సంక్రాంతిగా మార్చేశారని కొనియాడారు. పేదల సొంతింటి కలను నిజం చేసి పేదల హృదయాల్లో... సంతోషాలు నింపేశారన్నారు. పెన్షన్లు మొత్తాన్ని రెండింతలు చేసి వారికి భరోసా సంక్రాంతిని అందించారని కితాబునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్‌సి చిట్టిబాబు, నాగమణి, బుచ్చా రామరెడ్డి, మున్నం బాలాజీ, తిత్తి సాయిబలరాం, చినరెహమాన్, పిల్లి వరలక్ష్మి, బెహరా వెంకటరత్నం, కొల్లి సింహాచలం, కేదారి లక్ష్మి, బాపూ ఆనంద్, బొట్టా పరదేశియాదవ్, బంగారు రవిశంకర్, హనీఫ్, దాసన సత్యనారాయణ, బిపుల్లా, వాసవీ, చింతకాయల వాసు, అయితా మాణిక్యం, బెహరా శ్రావణి, వాసవీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



మధురవాడ : విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమాన్ని హై స్కూల్ చైర్మన్ పిల్లా కృష్ణ మరియు ప్రధాన ఉపాధ్యాయులు రాజబాబు మరియు జయప్రద చేతులమీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బోగిమంటను వెలిగించిన తరువాత పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇండియన్ కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో 3వ జాతీయ స్థాయి కబడ్డీ పోటీ లు మధ్యప్రదేశ్, భూపాల్,రాష్ట్రంలో ఈ నెల జనవరి 5 నుంచి 7 వరుకు జరిగాయి ఇందులో భాగంగా జరిగిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు నందు బాలుర విభాగంలో మరియు బాలికల విభాగంలో ప్రధమ స్థానాలను కైవసం చేసుకొన్నారు .వీరి విజయానికి కృషి చేసిన ఫీజిక్ డైరెక్టర్ పెంటకోట రామును అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రాజబాబు మరియు జయప్రద ఉపాధ్యాయ సిబ్బంది మరియు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప సొసైటీ సభ్యులకు అవార్డు



అనకాపల్లి : పట్టణంలో పారిశుధ్య పరిశుభ్రతకు నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తున్న సంకల్ప సొసైటీ డెడికేటెర్ కో ఆర్డినేటర్ జి. దేవి, ఎం. సుగణలకు శనివారం జాయింట్ కలెక్టర్ దినేష్ కుమార్ అనకాపల్లి జీవిఎంసీ కమీషనర్ బి. రాము వారికి అవార్డును అందజేసారు. పట్టణంలో మహిళలకు ఇంటింటికి తడి చెత్త, పొడిచెత్త వేరు చేయడం చెత్త ద్వారా హెూం కంపోస్టింగ్ తయారు చేసుకునే విదానంపై అవగాహన కల్పించడం, జీవిఎంసీ సహకారంతో ప్రతీ ఒక్క కుటుంబానికి రెండు కుండీల చొప్పున పంపిణీ చేసి తద్వారా కంపోస్టు తయారు చేసుకుని, కూరగాయల పండించుకునే విధానం నేర్పించడంపై వారు అభినందించారు.

## కరాటే పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేత



విశాఖపట్నం : ఈ నెల కరక్పూర్, వెస్ట్ బెంగాల్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో మన రాష్ట్రం నుండి పాల్గొని 4 గోల్డ్ మెడల్స్, 6 సిల్వర్ మెడల్స్, 1 బ్రాంజ్ మెడల్ గెలుపొందిన క్రీడాకారులకి కెన్యూ రియో కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు కరణంరెడ్డి. నరసింగరావు, సెక్రటరీ మరియు అంతర్జాతీయ కోచ్ కే. సుమన్, నేషనల్ కోచ్ మోదునాయుడు, సీనియర్ కోచ్ ధనుంజయ్ చేతులు మీదుగా సర్టిఫికేట్, మెడల్స్ అందజేసి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి మన రాష్ట్రం కి, మన జిల్లా కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరుతూ, 2020 లో జరగబోయే ఒలంపిక్ గేమ్స్ లో కరాటే లో మన భారత దేశం తరపున మన తెలుగు క్రీడాకారులు పాల్గొని విజయం సాధించాలని ఆశా భావం వ్యక్తం చేశారు.

## రెట్టింపు భరోసా ఇచ్చిన చంద్రబాబుకు కృతజ్ఞతలు



కొయ్యూరు : ఎన్టీఆర్ భరోసా పేరుతో ఇస్తున్న పింఛన్ల సొమ్మును రెట్టింపు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మండలంలోని పలు గ్రామాల పింఛన్‌దారులు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిడిఓ ఎస్‌కె.రహమాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పింఛన్‌దారులు ఇలా అభిప్రాయపడ్డారు. తాము జీవితాంతం సిఎం చంద్రబాబునాయుడుకి రుణపడి ఉంటామన్నారు. అలాగే ఎంపిడిఓ రహమాన్ మాట్లాడుతూ ఈ నెల 2 నుండి 11 వరకు మండలలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని విజయవంతంచేసిన ప్రజలకు, అధికారులకు అన్ని వర్గాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శేషు, పలువురు వృద్దాప్య, వికలాంగ, వితంతు, పింఛన్ దారులు పాల్గొన్నారు.

# జానపదులతో...జాగృతమైన సంబరాలు



విజయనగరం: సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షిం చాలని, బావితరాలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పార్లమెంటు సభ్యులు పి.అశోక్‌గజపతిరాజు అన్నారు. శనివారం స్థానిక అయోధ్యామైదానంలో నిర్వహిం చిన సంక్రాంతి వేడుకలకు ముఖ్యఅతిధిగా ఆయన వచ్చారు. ఏ కారణాల చేతనైనా పండుగ జరుపుకోలేని పేదల కోసం ప్రభుత్వం సంబరాలను నిర్వహిస్తున్నాదని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ ప్రజల సంతోష సూచికలు పెరగాలని ఆక్షాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత, తదితర ప్రజాప్రతినిధులు, అధి కారులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. నర్తనశాల డాన్స్ అకాడమీ నృత్యకళాకారులు, గజల్‌వినోద్, ప్రదర్శనలతో పాటు జానపద కళారూపాలు, కూచి పూడి నృత్యం శాస్త్రీయ సంగీం, డప్పు గీతాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ముందుగా ఆనందగజపతి ఆడిటో రియంలో తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలు వేశారు. గొబ్బెమ్మ పాటలు, కోలాటం, కర్రసాము, కొమ్ముదాసరి, బుడబుక్కలు, జంగమ్మ దేవరలు, హరిదాసులు, గంగిరెద్దులు, చెక్క భజనలు తప్పెటగుళ్లు, యడ్ల బళ్ళు, గాలిపటాలు, ముగ్గుల పోటీలు, చెక్కభజనలు సంగిడి ప్రదర్శనలతో పాటు క్రీడాపోటీలు ప్రభుత్వ స్టాల్స్ అలరించాయి. పలెవాతావరణాన్ని నగరం నడి బొడ్డుకు తెచ్చిన సంబరాల్లో జిల్లా కలెక్టర్ శ్రాస్తోక్తంగా గోమాతకు పూజలు నిర్వహించి భోగిమంటవేసి ప్రారంభించారు.

## ఈనెల 15 నుండి షటిల్ టోర్నమెంట్

సబ్బవరం : ఈనెల 15వతేదీ నుండి పెదనాయుడుపాలెం గ్రామంలో షటిల్ టోర్నమెంట్ నిర్వహించబడునని కమిటీ వారు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. మండల కేంద్రంలో మేజర్ పంచాయితీలో భాగమైన పెదనాయుడుపాలెం గ్రామంలో కోదండ సీతారామ రమా సత్యన్నారాయణ సంతోషిమాత తీర్ధ మహోత్సవం పురస్కరించుకుని 15,16 తేదీలలో షటిల్ టోర్నమెంట్ నిర్వహించబడునని, ఈ టోర్నమెంట్ 15వతేదీ సాయంత్రం 6 గంటల నుండి రామాలయం వద్ద నిర్వహించబడునని తెలిపారు. ప్రథమ బహుమతిగా 4016, రెండవ బహుమతిగా 3016, తృతీయ బహుమతిగా 2016 రూపాయలు ఇవ్వబడునని తెలిపారు. ఈ టోర్నమెంట్‌కు ఆర్ధిక సహాయం చేసిన వారు సబ్బవరపు సత్యన్నారాయణ (బుజ్జి) లాలం వెంకట సతోష్‌కుమార్, కన్నా గొర్లె శ్రీనివాస్, సబ్బవరపు శ్రీనివాస్ (వీరప్ప శ్రీను), గొల్లి రమణ (మేస్త్రీ), లలాలం గోవిందు (విజ్ఞాన్ ప్రిన్సిపల్) ఈ పోటీలకు ఆసక్తి కలవారు ముందుగా ఎంట్రీ ఫీజు చెల్లించి తమ జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్రింది నెంబర్లను సబ్బవరపు శ్రీనివాస్- 9440564676, లాలం గోవిందు - 7013382455లను సంప్రదించాన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు, ముగ్గులు పోటీలు



విశాఖపట్నం : సంక్రాంతి శుభసందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయం వద్ద విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు మరియు ఉత్తర నియోజకవర్గం నూతన సంవత్సరం క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి.

ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా శ్రీదేవి కేబుల్ టీవీ అధినేత ఈసుక‌పల్లి రామకృష్ణ రాజు ,గరికినగౌరి, పీలావెంకటలక్ష్మి ,కిరణ్ రాజు, ఆళ్ళ



శివ గణేష్ రాయుడు శ్రీను, భాకీ శ్యామ్ కుమార్ రెడ్డి, శశికళ, రాధ, శ్రీదేవి వర్మ,జి.వి.రమణి, బొడ్డేటి అనురాధ, జి.జ్యోతి, సేనాపతి అప్పారావు, పమోటి. బాల్జీ, షేఖ్.బాల్జీ, బొడ్డేటి.నాగు, దుప్పల పూడి శ్రీనివాస్, కట్టుమూరి సతీష్, కె.పి.రత్నా కర్, పి.సునీత, నంభాళ్ళ ఈశ్వర రావు, సాడి.పద్మా రెడ్డి,సిద్ధార్థరాజు, కె.చిన్నా,బి. గోవింద రాజు, జి.కృపా, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్రీకల్కి మానవ సేవ సమితి ఆధ్వర్యంలో కాలువపై పలకలు ఏర్పాటు



పరవాడ : మండల కేంద్రమైన పరవాడలో సుమారు సంవత్సరం కాలం నుండి జగన్నాథం వీదిలో నిత్యం రద్దీగా ఉన్న మార్గంలో కాల్వల పైన ఉన్న కాంక్రీటు దిమ్మలు విరిగి పోయాయి.అలాగే సంతబయల ఉన్నటువంటి రామాలయం సింహద్వారం దగ్గర కాంక్రీటు దిమ్మ కూడా విరిగి ఉన్నది. ఈ సమస్యలపై స్పందించిన శ్రీ కల్కి మానవ సేవ సమితి మరియు ప్రజల సహకారంతో కాంక్రీటు దిమ్మలును శనివారము వేశారు. ఈ కార్యక్రమంలో పైల పోతినాయుడు, చుక్క సన్యాసిరావు, పైల హరీష్, రెడ్డి శ్రీనివాసరావు, గెడ్డం రమణ, పైల సురేష్,ఈ.సతీష్, పైల ఈశ్వరరావు, పైల నారాయణమూర్తి, లాలం సన్యాసిరావు, రెడ్డి చిన్న మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పీలా బ్రాందేయవాది : జనసేన సీతారాం విమర్శ



అనకాపల్లి : తనకు తానే గాంధేయ వాది అని చెప్పుకుంటున్న అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందు నిజానికి బ్రాందేయవాది అని జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం విమర్శించారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనీసం గాంధీజీ పేరెత్తే అర్హత కూడా ఎమ్మెల్యేకి లేదన్నారు. పవన్ కళ్యాణ్ సినిమావాడని నోరు జారే ముందు టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు కూడా సినిమా వాడనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఇదే పవన్ కల్యాణ్ చరిష్మా ఉపయోగించుకొని గత ఎన్నికల్లో ఈ ఎమ్మెల్యే ఎలా ఓట్లు దండుకున్నాడో ప్రజలందరికి తెలుసన్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే గా గెలిచాక ఎన్ని వందల కోట్లు అక్రమంగా ఎమ్మెల్యే సంపాదించాడో తన వద్ద ఆధారాలు ఉన్నాయని తెలిపారు. సారా వ్యాపారం చేసుకునే కుటుంబం నుంచి వచ్చిన అతను నీతులు మాట్లాడుతుంటే నవ్వాలో ఏడవాలో తెలియడం లేదన్నారు. త్వరలోనే వాటిని బయట పెడతానన్నారు. టి. వెంకుపాలెం రైతుల కోసం జనసేన న్యాయంగా పోరాడుతుంటే దానిని రౌడీఇజంగా విమర్శిస్తున్నారని అటువంటి లక్షణాలు తమలో ఎవరికీ లేవన్నారు. అలాగే టి. వెంకు పాలెం రైతులందరూ తమతోనే ఉన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. పీలా గోవిందు ఎమ్మెల్యే అయ్యాక ఆ పదవికి ఉన్న విలువ దిగజారి పోయిందన్నారు.

అనకాపల్లి నియోజకవర్గం గురించి మాట్లాడే అర్హత కూడా అతనికి లేదన్నారు. ఒకవేళ వచ్చే ఎన్నికల్లో కూడా ఇక్కడే పోటీ చేస్తే తుక్కుగా ఓడించడం ఖాయమని సీతారాం చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, సురభి హరీష్, జ్యోతుల గణేష్, కాంద్రేగుల సునీల్, ఉత్తాడ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరవాడలో ఘనంగా వివేకానంద జయంతి



పరవాడ:భారతదేశానికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చిన స్వామీ వివేకానంద 156వజయంతిని పరవాడ రామాలయములో సమరసత సేవ ఫౌండేషన్ అధ్వర్యములో ఘనంగా నిర్వహించారు .ఫౌండేషన్ మండల కన్వీనర్ చుక్క సన్యాసిరావు వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి వివేకానందుని బోధనలు ఎప్పటికీ ఆదర్శనీయమైనవని ,యువత వీటిని పాటించాలని కోరారు. ఫౌండేషన్ సభ్యులు పైల పాతునాయిడు ,కొరుపోలు గంగాధర్ ,వానపల్లి అప్పలరాజు,వర్రి సత్యనారయణ,పైల రామారావు, చింతల సూరిబాబు ,పరవాడ లోవరాజు,అప్పారావు, ప్రసాదు పాల్గొన్నారు.

## ఏనుగుల దాడి : ఒకరి మృతి

విజయనగరం : జిల్లాలో గత నాలుగు నెలలుగా ఏజన్సీ ప్రాంతాలను ఏనుగుల భీభత్సం చేసి పంటలను నాశనం చేయడమే కాకుండా పలువురిని గాయపరుస్తున్నాయి. ఒక వైపు ఒరిస్సా సరిహద్దు జిల్లాల నుంచి ఇవి రావటంతో ఆంధ్రా నఓటషశాఖ అప్రమత్తం అయ్యేలోగా అవి తరలిపోతున్నాయి. గిరిజనులు ఏ సమయంతో ఏమౌతుందో అనే బిక్క మొఖంతో కాలం నెట్టుకొస్తున్నారు. శనివారం జిల్లాలో కొమరాడ మండలం కెమిశిల పంచాయితీ నాయుడు వలస గ్రామంలో అడవి ఏనుగుల దాడిలో నిమ్మక ఫకీరు (62) గాయపడగా వెంటనే స్థానికులు పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించేదందుకు ప్రయ త్నించారు. అయితే దారిలోనే అతను ప్రాణాలు విడిచాడు. గ్రామస్థులంతా భయభ్రాంతు లైయ్యారు.

## కోడిపందాలు, పేకాట ఆడితే కేసులు

కొయ్యూరు : మండలంలో సంక్రాంతి సందర్భంగా ఎక్కడైనా కోడిపంఆలు నిర్వహించినా, పేకాట, మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపినా కేసులు నమోదు చేస్తామని కొయ్యూరు ఎస్సై రుక్మంధరావు, మంప ఎస్సై శ్రీనివాసరావు హెచ్చరించారు. విలేకరులతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ వారి ఉత్తర్వుల పాటించాలని కోరారు. పై విషయాలను పాటించకుండా చట్టవ్యతిరేక కార్యకలపాలు, నిర్వహిస్తే చర్యలకు బాధ్యుల వుతారన్నారు.



# రాష్ట్ర అభివృద్ధి - ప్రజా సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

## - చినరాజప్ప



పెద్దాపురం: ఎన్నికల ప్రణాళికలో ప్రజలకిచ్చిన హామీలన్నింటిని నెరవేర్చి, రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని పెద్దాపురం శాసనసభ్యులు, ఉపముఖ్యమంత్రి మరియు హోంమంత్రి చినరాజప్ప అన్నారు. శనివారం ఉదయం క్యాంపు కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడుతూ 2014 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చడం జరిగిందని రాజధాని నిర్మాణం, రాయలసీమ త్రాగు, సాగు నీరు, నిరుద్యోగ బృతి, గృహనిర్మాణాలు వంటి అనేక మౌలిక, ఆర్థిక సదుపాయాలను ప్రజలకు సమకూర్చడం జరిగిందన్నారు. 11 కేసులలో ప్రథమ ముద్దాయిగా ఉన్న జగన్ చంద్రబాబుని, లోకేష్‌ని విమర్శించడం తగదని అన్నారు. రానున్న పార్లమెంటు సీట్లు గెలిపించేవిధంగా, 175 తెలుగుదేశం ఎమ్మెల్యే సీట్లు గెలిచేవిధంగా ప్రజలు తెలుగు దేశం పార్టీని గెలిపించాలని కోరారు. సంక్రాంతి సందర్భంగా ప్రజలందరు సంతోషంగా గడపాలని, మన సంస్కృతి, సాంప్రదాయల నేపద్యంలో కొడిపందాల విషయంలో కోర్టు ఆదేశాల అనుసారం అందరం సహకరించి పండుగ జరుపుకోవాలని చినరాజప్ప కోరారు.

## పింఛన్లు పెంచడంపై హర్షం వ్యక్తం చేసిన టి.డి.పి.నాయుకులు



భీమునిపట్నం: ప్రస్తుతం ఉన్న ఎన్,టి.ఆర్. భరోసా కింద ఇస్తున్న పింఛన్లు లను 1,000/-లు నుండి 2,000/-లకు పెంచడంపై భీమిలి డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గంటా నూకరాజు, గొల గాని నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాల యం నందు కేక్ కట్ చేసి పింఛన్ దారులంద రికి మిఠాయిలు పంచిపెట్టారు. డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ 2014లో నవ్యాంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 200 ఉన్న పింఛన్లను 1000/-లు, 500/-లు ఉన్న పింఛ న్లు ను 1500/-లుగా చేయడం అదేవిధముగా రాష్ట్ర మొత్తం మీద పింఛన్ దారుల యొక్క బాధలను స్వయాన చూసిన ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పింఛన్లు ను మరలా రెట్టింపు చేస్తున్నట్లు ప్రకటించడంతో 5కోట్ల ఆంధ్రుల సంక్షేమ ప్రభుత్వం మరొకసారి తెరమీదకు రావడం జరిగిందని 1,000/-లు పింఛన్ పెంచుతున్నట్లు ప్రకటించడంతో అందరూ హర్షం వ్యక్తం చేశారు

ఈ సంధర్భంగా భీమిలిలో వృద్దాప్య పింఛన్ తీసుకుంటున్న వాసుపల్లి లక్ష్మమ్మ చేత డివిజన్ అద్యక్షులు కేక్ కట్ చేయించారు అనంతరం మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయం నుండి భీమిలి పాత బస్టాండ్ మీదుగా గంటస్థంభం వరకు భారీ రాలీ నిర్వ హించి చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, గిడుతూరి శ్రీనివాసరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న, ఊళ్ళ దుర్గారావు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, గండి రాజు, గూడుపు రాజు, కంచెర్ల కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్‌సి పార్టీ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాల వేస్తున్న విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజుతోపాటు శ్రీదేవి కేబుల్ టీవీ అధినేత ఈసుకపల్లి. రామకృష్ణరాజు, నాయకులు, వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అదర్స్ హిందీ ప్రేమిమండలి ఆద్వర్యంలో స్వామి వివేకానంద జయంతి

భీమునిపట్నం: అదర్స్ హిందీ ప్రేమిమండలి అద్యక్షులు కె ఎస్.ఆర్ కృష్ణారావు ఆద్వర్యంలో పండిట్ నెహ్రూ నగరపాలికోన్నత పాటశాలలో స్వామివివేకానంద 156వ జయంతి కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థిని విద్యార్దులకు తెలుగు హిందీ బాషలలో స్వామి వివేకానంద జీవిత విశేషాలపై వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. ఇందులో ప్రదమ ద్వితీయ స్థానాలు నిలిచిన వారికి వివేకాన జీవిత విశేషాల పుస్తకాలు అంద జేసారు. అనంతరం ఇతివల జరిగిన హిందీ పరీక్షలలో ఉతీర్ణత సాధించన విద్యార్థులకు సర్టిఫికేట్ లు అందజేసారు. ఈ కార్యక్రమం లో జూనియర్ కాలేజ్ కంప్యూటర్ లేక్చరర్ జీ .రామకృష్ణ విద్యార్థిని విద్యార్దులు పాల్గొన్నారు.

## ప్రియాంకా గాంధీ 47వ జన్మదిన వేడుకలు




విశాఖపట్నం: మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ కుమార్తె ప్రియాంకా గాంధీ 47వ జన్మదిన వేడులకను నగర కాంగ్రెస్ కార్యదర్శి కె గోపాల్‌రెడ్డి ఘనంగా నిర్వహించారు. ప్రియాంకా గాంధీ జన్మదినం సందర్భంగా శనివారం 31వ వార్డు కాంగ్రెస్ కార్యాలయంలో ఆయనపేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే ఇటువంటి కార్యక్రమాలు నిర్వ హిస్తున్నానని అన్నారు. ఇటుసేవా కార్యక్రమాల తో ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకు రావడానికి ప్రియాంకా గాంధీ సేవలు అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఎంతో ఉన్నతంగా ఆలోచించే ఆమె రాజకీయాల్లోకి పూర్తిస్థాయిలో అడుగుపెట్టాలని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమంలో 33వ వార్డు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంగా రమ్మ, నాగల రవణమ్మ, పి రవణ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగికి విద్యార్థులు ఆర్థిక సహాయం

యానాం: క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న 8 సంవత్సరాల బాలుడు పేరాబత్తుల పూర్ణసత్యచంద్రశేఖర్‌కు విద్యార్థులు సేకరించిన రూ. 41 వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందచేశారు. పుదుచ్చేరి జిప్‌మేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థికి రవి జూనియర్ కళాసాల విద్యార్థునులు, కాలే జి కరస్పాండెంట్ పెద్ది రెడ్డి ఉమామహేశ్వరరావు ప్రోత్సాహంతో విరాళాలు సేకరించి టిడిపి నాయకులు దూళిపూడి బాబి చేతుల మీదుగా ఈ సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు నల్లా వెంకన్న, హంసాని రామలక్ష్మణుడు తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో జరిగే శిక్షణా తరగతలకు ఎంపికైనా ఎం.పి.పి యరబాల



భీమునిపట్నం: ఈ నెల 18,19 తేదీలలో న్యూఢిల్లీ లో జరగబోవు ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో ఎ పి సంస్థ నిర్వహిస్తున్న మహిళా ప్రతినిధుల శిక్షణ తరగతులకు విశాఖ జిల్లా నుంచి భీమిలి ఎం.పీ.పీ. యర బాల. కృష్ణవేణి ఎంపికయ్యా రని భీమిలి మండల ప్రజా పరిషత్ అధికారి కె.హరిప్రసాద్ రావు తెలిపారు. పంచాయతీరాజ్ గ్రామ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పంచాయతీరాజ్ చట్టం తదితర అంశాల నిర్వహించే శిక్షణకు కృష్ణవేణి హాజరవుతున్నట్టులు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ విశాఖపట్నం జిల్లా ప్రతినిధిగా నేను ఎంపిక అవడం ఎంతో ఆనందముగా వున్నాదని అన్నారు. జిల్లా ప్రతినిదిగా ఎంపిక అవ్వడంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.హరిప్రసాద్, విస్తరణాదికారి కుమార్, భీమిలి టి.డి.పి. మండల అద్యక్షులు డి.ఎ.యన్.రాజు, జెడ్పిటిసి సరగడ.అప్పారావు,భీమిలి టిడిపి అద్యక్షులు గంటా నూకరాజు తదితరులు యరబాల. క్రిష్ణవేణిని అభినందించారు.

## భీమా పంపిణి



భీమునిపట్నం: భీమిలి డివిజన్ 26 వ వార్డు వలందపేటలో మరణించిన తుపాకుల అప్పలస్వామి (43) కి రాష్ట్రప్రభుత్వం నుండి చంద్రన్న బీమాపథకం ద్వారా 2లక్షల రూపాయలు మంజూరు చేయడం అయింది. ఇతని భార్య మరియు నామిని అయినటువంటి తుపాకుల.మంగ ముందస్తుగా ఐదు వేలు తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు, చంద్రన్న బీమామిత్ర పోతిన వెంకట లక్ష్మి లు అందజేసారు. మిగిలిన 1లక్ష 95వేల రూపాయలు నామిని బ్యాంకు ఖాతాలో 15 రోజులలో జమ అవుతాయని గంటా నూకరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు జన్మభూమి కమిటీ సభ్యులు,టి.డి.పి. నాయకులు కాసరపు నాగరాజు, గిడుతూరి శ్రీనివాసరావు, ముగడ సురేష్, గూడుపు రాజు, కోనాడ నారాయణరావు, అప్పారావు, కోనాడ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీబాధితునికి ఆర్థిక సహాయం



భీమునిపట్నం: తగరపువలస గ్రంథాలయం వీది సుందర్ పాల్ పాస్ట్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితొ బాదపడు తున్నారు వీరు సతీమణి సరళ కుటుంబ సభ్యులు వెంకట లక్ష్మి ద్వారా వుయ్ కేర్ యు ని సంప్రదించారు. దాతలు ద్వారా ఏడు వేలు కి మూడు వేలు కలిపి పది వేల రూపాయలు వుయ్ కేర్ యు ప్రతినిధి ఎన్.ఎ.రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వెంపాడ శ్రీనివాసరెడ్డి , వుయ్ కేర్ యు సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి



అనకాపల్లి : స్వామి వివేకానంద జయంతి వేడుకలు అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అనేక గొప్ప సందేశాలు అందించి యువత జీవితంలో వెలుగు నింపిన మహనీయుడు వివేకానంద అని కొనియాడారు. అటువంటి మహనీయుడి జన్మదినోత్సవాన్ని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, గల్లా వినోద్, నిమ్మదల సురేష్, ఐ. నాయుడు, కిల్లాడి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు అభినందనలు

## - మంత్రి మల్లాడి




యానాం: ఆంధ్రప్రదేశ్ గివర్నర్ నరసింహన్ చేతుల మీదుగా కాకినాడ ఒఎన్‌జిసి హెచ్‌ఆర్ జనరల్ మేనేజర్ ఎ.ఆర్మొగమ్‌కు బంగారు పతకంతో అవార్డు ప్రధానం చేయడంపట్ల పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి క్రిష్ణారావు అభినందించారు. కాకినాడలో ఒఎన్‌జిసి ద్వారా సిఎస్‌ఆర్ స్కీమ్‌లో పథకాలు అభివృద్ధి చేసి నందుకుగాను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అవార్డు ప్రధానం చేసినందుక అభినందించారు. యానాం నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు ఒఎన్ జిసి ద్వారా నిధులు కేటాయించి మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. యానాం రిపోర్టు మరియు ఎలక్ట్రానిక్ మిడియా అసోసి యేషన్ సభ్యులు ఒఎన్‌జిసి జిఎంకు అభినం దనలు తెలిపారు.

సామాన్యంగా కనిపిస్తూ ప్రజలకు ఎంతో పనులుచేయాలని తపనతో పనిచే స్తున్నారని ఆయనను చూసి తాము ఎంతో నేర్చు కుంటున్నామని ఆసోసియేషన్ ప్రతినిధులు ఆశాభావం వ్యక్తంచేశారు. పేద ప్రజలకు పథకాలు అందించి తద్వారా పథకాలు ప్రభుత్వానికి చేయూత ఉండాలన్నారు.

## ఘనంగా వివేకానంద జన్మదిన ఉత్సవాలు



యలమంచిలి: యువత ఆదర్శ పూర్తి శ్రీ స్వామి వివేకానంద జన్మదినోత్సవాన్ని శనివారం నాడు పట్టణంలో పూర్ణసాయి వివేకానంద జూనియర్ అండ్ డిగ్రీ కాళాశాలలో ఘనంగా జరిగాయి. ముందుగా కళాశాల వ్యవస్థాపకులు ఏ.వి. రెడ్డి నాయుడు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి అయినా భారత దేశ సంస్కతి సంప్రపదాయాలను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన చికాగో సమావేశ వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ ఆడారి గంగాధర్ మాట్లాడుతూ వివేకానంద స్వామిని స్ఫూర్తిగా తీసుకొని గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. ఇలాగే కొత్తపాలెం రామాల యంలో వివేకానంద జన్మదినోత్సవం జరిపి వారం రోజులపాటు దినోత్సవ వేడుకలు జరపడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో యువకులకు స్లోసైక్లింగ్ పోటీలు, మహి ళలకు ముగ్గుల పోటీలు, వ్యాసరచన, తదితర అంశాలపై పోటీలు ఉంటాయని గంగాధర్ అన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, యువకులు, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## అటోలుపై లైఫ్‌టెక్స్ రదు చేయటంపై ఏఐటియుసి హర్షం

యలమంచిలి: రాష్ట్ర వ్యాప్తింగా అటోలు ఇతర మోటారు విహికల్స్‌కు రాష్ట్ర ప్రభుత్వంలైఫ్‌టెక్స్ రద్దు చేయటం ఏఐటియుసి అనుబంధ అటో మోటారు యునియన్స్ హర్షం వ్యక్తంచేసారు. శనివారం స్థానిక ఆటో స్టాండ్‌లో యలమంచిలి డివిజన్ ఆటో యూనియన్ సంమావేశంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గనిశెట్టి ఏసుదాస్ పాల్గొని ప్రభుత్వం లైఫ్‌టెక్స్‌తోపాటు ఆటోలు ఏఫ్.సికి వెళ్లైటప్పుడు ఏటువంటి టైక్స్ చెల్లించ నవసరం లేదని అదేశించడంపై హర్షినియమన్నారు. కార్మికులకు సంక్షమ బోర్డు ఏర్పుటు చేయ్యాలని తర్డపార్టీ ఇన్సూరెన్స్ తగ్గంచాలని ఆటో కార్మికులు కోరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు అల్లి మళ్ళ నాగేశ్వరరావు, జి. నాగసన్యాశిరావు, యన్. శివ, భాషా, కోండలరావు, సత్తిబాబు తదితర్లు పాల్గొన్నారు.

## చంద్రబాబు మళ్ళీ సీఎంగా రావాలంటూ అప్పన్నకి పూజలు



సింహాచలం :72 వ వార్డు పరిథి సింహాచలం లో ఇటీవల ముఖ్యమంత్రి పేదలకు భరోసాగా పెన్షను 10 రేట్లు పెంచినందుకు కృతజ్ఞతగా స్థానిక టిడిపి నాయకులు నిరుపేద మహిళా పెన్షనర్లుతో కలిసి అప్పన్న తొలిపావంచ వద్ద అప్పన్నకి కొబ్బరికాయకొట్టి పూజలుచేసి చంద్రబాబు మళ్ళీ సీఎం గా ప్రమాణస్వీకారం చేయాలని కోరుకుంటూ అప్పన్నకి మ్రొక్కరు ఈ కార్యక్రమంలో టిడిపి అర్బన్ ఉపాద్యక్షుడు పాశర్ల ప్రసాద్ 72 వ వార్డు అద్యక్షుడు పిసిని వరహానరసింహం టిడిపి నాయకులు లండ శ్రీను పంచదార్ల శ్రీనివాసరావు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## స్వామి వివేకానంద జీవితంను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి :ఎం.పి.పి. కృష్ణవేణి

భీమునిపట్నం: స్థానిక ఎమ్డీఓ కార్యాలయంలో స్వామి వివేకానంద 156 జయంతి పురస్కరించుకుని యువభారత్ భీమిలి శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భీమిలి ఎం.పి.పి యరబాల కృష్ణవేణి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితంను నేటి యువత ఆదర్శంగా తీసుకున్నట్లు అయితే యువత మంచి మార్గం లో జీవించ వచ్చని హితవు పలికారు. అనంతరం వ్యాసరచన పోటీలలో విజయం సాధించిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోయువభారత్ వ్యవస్థాపకులు గాడు ఎల్లాజీ రావు, సలహాదారులు జీ.కామేష్, యన్ జీ వో కార్యదర్శి కంటుభుక్త. ముత్యాలరావు, యువభారత్ భీమిలి కన్వీనర్ సంకురుభుక్త. జోగారావు, సభ్యులు మొకర శంకరరావు సంకురుభుక్త.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల ముందే సంక్రాంతి కళ



( మొదటి పేజీ తరువాయి )

తలపించేలా ఎంతో ఘనంగా జరిగాయి. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవాని ముఖ్య అతిధిగా, జిల్లా ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. బాలల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భోగీ మంటలను వెలిగించి సంక్రాంతిని స్వాగతించారు. గంగిరెడ్లు, సాముగరిడీలు, పులి వేషాలు, చెక్క భజన, తప్పెటగుళ్లు, ధింసా, కోలాటం, హరిదాసు, కొమ్మదాసరి తదితర వేషధారణలు అందరినీ ఆనందంతో కేరింతలు కొట్టించి పండగ వాతావరణాన్ని తలపించారు. జిల్లా కలెక్టర్ సాంప్రదాయ దుస్తులతో కళాకారులతో కలిసి నృత్యాలను చేసి అందరినీ ఆకట్టుకున్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన పండగ సాంప్రదాయ వంటలను రుచి చూసి అందరికీ అభినందనలు తెలియజేశారు. ముఖ్య అతిధిగా హాజరైన లాలం భవాని మాట్లాడుతూ అందరికీ రెండు రోజుల ముందే సంక్రాంతి వచ్చినట్లుందని, ప్రతీ ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ ఉత్సవాల ద్వారా గ్రామీణ సంస్కృతిని, సాంప్రదాయాలను నేటి తరానికి తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతీ ఇంటి ముందర గొబ్బెమ్మలు పెట్టి, రంగురంగుల రంగవల్లికలతో అలంకరించి సంక్రాంతి లక్ష్మిని ఇంటికి ఆహ్వానించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అన్ని మండలాలు, వార్డులలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో జిల్లా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు శాన్యుటేషన్ మోడల్‌లో పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అభివృద్ధి పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన పింఛను రేట్లు వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధుల సకారంతో అభివృద్ధి సాధించడం జరిగిందన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు అవార్డుల ప్రదానం చేశారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జెసి-2 డా. సిరి, ఐసిడిఎస్ పిడి సునంద, సమాచార శాఖ, ఆర్‌జెడి బిజి తిలక్, టూరిజం ఆర్‌డి రాధాకష్ణమూర్తి, డిఇఓ లింగేశ్వర రెడ్డి, ఇతర జిల్లా అధికారులు అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.









# భారత్ తరుపున ఐదో ఆటగాడిగా అరుదైన ఘనత

## ధోని 10000




హైదరాబాద్: సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి వన్డేలో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ అరుదైన ఘనత సాధించాడు. భారత్ తరపున మహేంద్ర సింగ్ ధోని వన్డేల్లో పది వేల పరుగులు పూర్తి చేశాడు. ఆస్ట్రేలియాతో శనివారం ప్రారంభమైన తొలి వన్డేలో రిచర్డ్‌సన్ బౌలింగ్‌లో స్క్వేర్ లెగ్ దిశగా సింగిల్ తీసి ఈ మైలురాయిని అందుకున్నాడు. కెరీర్‌లో 334వ వన్డే ఆడుతున్న ధోని భారత్ తరపున 10వేల పరుగులు పూర్తి చేసిన ఐదో ఆటగాడిగా అరుదైన ఘనత సాధించాడు. టీమిండియా తరపున ఇప్పటి వరకు సచిన్ టెండూల్కర్ (18,426), సౌరవ్ గంగూలీ (11,363), రాహుల్ ద్రవిడ్ (10,889), విరాట్ కోహ్లీ (10,235) 10వేల పరుగులు మైలురాయిని అందుకున్నారు. నిజానికి గతేడాదే ధోని 10వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. అయితే, అందులో 174 పరుగులు ఆసియా ఎలెవన్ తరపున ఆడి చేసినవి కావడం విశేషం. 2007లో ఆఫ్రికా ఎలెవన్, ఆసియా ఎలెవన్ మధ్య జరిగిన ఆ టోర్నీలో మూడు వన్డేలాడిన ధోనీ 174 పరుగులు చేశాడు. దీంతో ధోని ఖాతాలో ఉన్న 10,173 నుంచి ఆ పరుగుల్ని మినహాయిస్తే, టీమిండియా తరుపున ధోని చేసినవి 9,999 మాత్రమే కావడంతో గణాంకాలు మారాయి. గతేడాది స్వదేశంలో వెస్టిండీస్‌తో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌లో ధోని ఈ మైలురాయిని అందుకోవాల్సి ఉంది. విండీస్‌తో మూడు వన్డేల్లో మాత్రమే ధోనికి బ్యాటింగ్ చేసే అవకాశం వచ్చింది. దీంతో మూడు వన్డేల్లో ధోని 20, 7, 23 చొప్పున మాత్రమే పరుగులు చేశాడు. తిరువనంతపురం వేదికగా నవంబర్ 1న జరిగిన చివరి వన్డేలో పదివేల పరుగుల మైలురాయిని అందుకునేందుకు ధోని కేవలం ఒక్క పరుగు దూరంలో ఉన్నాడు. అయితే, ఈ మ్యాచ్‌లో ధోనికి బ్యాటింగ్ చేసే అవకాశం లభించలేదు. ధోని 10వేల పరుగుల మైలురాయిని అందుకోనివ్వకుండా కోహ్లీనే ఉద్దేశపూర్వంగా అడ్డుపడ్డాడని అప్పట్లో ట్విట్టర్‌లో నెటిజన్లు మండిపడ్డారు. భారత గడ్డపై పూర్తి చేయాల్సిన పది వేల పరుగులను ఆస్ట్రేలియాలో పూర్తి చేశాడు. 72 రోజుల నిరీక్షణ, 9100 కి.మీ. ప్రయాణం (త్రివేండ్రం-సిడ్నీ)అనంతరం ధోనీ ఈ మైలురాయిని సాధించడాని నెటిజన్లు ట్వీట్లు చేస్తున్నారు.

# ఎఫ్2(ఫన్ అండ్ ఫ్రస్ట్రేషన్) రివ్యూ






'పటాస్', సుప్రీమ్, 'రాజా ది గ్రేట్' ఈ మూడు చిత్రాలు చాలు దర్శకుడిగా అనిల్ రావిపూడి టేకింగ్ ఏంటో! ప్రేక్షకులను కితకితలు పెడుతూనే కమర్షియల్ ఎలిమెంట్స్ జోలికి పోకుండా హీరోయిజాన్ని ఎలివేట్ చేయడం ఎలాగో ఆయనకు తెలుసు. ఇక కామెడీ టైమింగ్‌లో వెంకటేష్ గురించి వేరే చెప్పనక్కర్లేదు. తన 30ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో అలాంటి పాత్రలెన్నో చేశారు. మరి వీరిద్దరికీ యువ కథానాయకుడు వరుణ్ తేజ్ కూడా కలిస్తే ఆ ఫన్ రెండింతలవుతుంది. కానీ, తమన్నా, మెహరీన్‌లను పెళ్లి చేసుకున్న తర్వాత ఫన్ పోయి ఫ్రస్ట్రేషన్ ఎలా వచ్చింది? ఆ ఫ్రస్ట్రేషన్‌లో వాళ్లు ఏం చేశారు? సంక్రాంతి అలుళ్లకు ఎదురైన అనుభావాలేంటి? చూడాలంటే 'ఎఫ్2'కు వెళ్లాల్సిందే!

కథేంటంటే: హారిక(తమన్నా), హనీ(మెహరీన్) అక్కా చెల్లెళ్లు. వెంకీ (వెంకటేష్) ఒక ఎమ్మెల్యే దగ్గర పీఏగా పనిచేస్తుంటాడు. హారికను పెళ్లి చేసుకుంటాడు. అప్పటివరకూ సాఫీగా సాగిపోతున్న వెంకీ జీవితం పెళ్లితో ఒక్కసారిగా మారిపోతుంది. భార్య, అత్త వెంకీని తమ చెప్పు చేతల్లో పెట్టుకునేందుకు యత్నిస్తుంటారు. వరుణ్ యాదవ్(వరుణ్‌తేజ్) హనీని ఇష్టపడతాడు. అప్పటికే అత్తింటి పరిస్థితులు అర్థమైన వెంకీ.. హనీని పెళ్లి చేసుకోవద్దని వరుణ్‌యాదవ్‌ను హెచ్చరిస్తాడు. ప్రేమ మత్తులో వరుణ్‌కు ఇవేవీ పట్టవు. చివరకు హనీని పెళ్లి చేసుకుంటాడు. అప్పటి నుంచి అక్కాచెల్లెళ్ల ఆధిపత్యానికి తోడళ్లులు నలిగిపోతుంటారు. మీరిద్దరూ ఎక్కడికైనా వెళ్లిపోండని, అప్పుడే అక్కాచెల్లెళ్లకు మీ విలువ తెలిసి వస్తుందని, పక్కింటి వ్యక్తి(రాజేంద్రప్రసాద్) ఈ తోడల్లుళ్లకు సలహా ఇస్తాడు. దీంతో ఇద్దరూ యూరప్ వెళ్తారు. అయితే, వెంకీ.. వరుణ్‌లతో పాటు, హారిక.. హనీలు కూడా యూరప్ వెళ్తారు. వీరందరూ ప్రకాష్‌రాజ్ ఇంట్లో తిష్ట వేస్తారు. ఇంతకీ వీళ్లు యూరప్ ఎందుకు వెళ్తారు? పక్రాష్‌రాజ్ ఇంట్లోనే ఎందుకు దిగారన్నది అసలు కథ. చివరకు పెళ్లాల మనసు మార్చారా? లేక వీళ్లే మారిపోయారా? అన్నది తెరపై చూడాల్సిందే!

ఎలా ఉందంటే: ఇద్దరు భార్య బాధితుల జీవితాలు ఎలా ఉంటాయి? ఆ ఇంట్లో ఎలాంటి వినోదం పుడుతుంది? అన్నదాని నుంచే పుట్టింది ఈ సినిమా. దర్శకుడు ముందు నుంచీ ఇది భార్య బాధితుల సినిమా అని చెబుతూనే ఉన్నాడు. వారు పడే ఇబ్బందుల నుంచి ఫన్ ఎలా పుట్టుకొచ్చిందనేది సినిమాలో చూపించాడు. ప్రతి ఇంట్లోనూ జరిగే విషయాలే స్క్రీన్‌పై కనిపిస్తాయి. 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరీ'లాంటి చిత్రాల్లో వెంకటేష్ చేసిన పాత్రలు మళ్లీ ఈ మధ్య కాలంలో చేయలేదు. చాలా రోజుల తర్వాత ఆ స్థాయి పాత్రలో వెంకటేష్‌ను చూస్తాం. తొలి సగం పూర్తిగా వినోద ప్రాధాన్యంగా దర్శకుడు నడిపించాడు. ప్రతి సీన్‌ను నవ్వులతో పండించాడు. ప్రతి పాత్రకు ఒక ప్రత్యేకత ఉంటుంది. మెహరీన్‌కు కూడా ఒక మేనరిజం ఇచ్చి, ఆ పాత్ర ప్రత్యేకంగా కనిపించేలా చేశాడు. అత్తారింటిలో వెంకటేష్ చూపించే ఫ్రస్ట్రేషన్ చూసి కచ్చితంగా నవ్వుకుంటారు. సందర్భోచిత కామెడీ రాసుకోవడంలో దర్శకుడు విజయం సాధించాడు.

ద్వితీయార్థం మొత్తం యూరప్ చుట్టూ తిరుగుతుంది. అయితే, ప్రథమార్థంలో ఉన్న బలం ద్వితీయార్థంలో కనిపించదు. కానీ, ఈ రెండు జంటలు మధ్య వచ్చే సన్నివేశాలు మాత్రం కిక్ ఇస్తాయి. చివరిలో నాజర్ పాత్ర ప్రవేశించడం కూడా కలిసి వచ్చేదే. అక్కడ కూడా డైలాగ్‌లు చాలా బాగున్నాయి. మొత్తంగా ఇది ఒక ఫన్ రైడ్ సినిమా. కథగా చెప్పాల్సి వస్తే, ఇదేమీ గొప్ప కథ కాదు. గతంలో 'సందడే సందడి', 'క్షేమంగా వెళ్లి లాభంగా రండి!' వంటి చిత్రాల ఛాయల్లోనే సాగుతుంది. సందేశాల జోలికి వెళ్లకుండా, మరీ కమర్షియల్ హంగులవైపు పరుగులు తీయకుండా సున్నితమైన వినోదాన్ని చక్కగా ఆవిష్కరించాడు దర్శకుడు. అయితే, వినోదాన్ని పండించడంలో కొన్ని చోట్ల శ్రుతి మించినట్లు అనిపిస్తుంది. పాత్రలు కూడా కొన్నిసార్లు ఓవర్‌గా ప్రవర్తిస్తున్నాయనిపిస్తుంది. ఫస్టాఫ్‌లో ఉన్న బిగి ద్వితీయార్థంలో రాదు. అక్కడక్కడా సన్నివేశాలను పేర్చుకుంటూ వెళ్లిపోవడంతో కాస్త సాగదీతగా అనిపిస్తుంది.

ఎవరెలా చేశారంటే: వెంకటేష్ చాలా కాలం తర్వాత తన స్థాయికి తగ్గ వినోదం అందించే పాత్రలో కనిపించారు. పాత చిత్రాల్లో వెంకటేష్ ఎలా నవ్వించారో ఈ సినిమాలో అలాగే నవ్వించారు. ఇద్దరు తోడల్లుళ్ల ఫ్రస్ట్రేషన్ అనే కన్నా, వెంకటేష్ ఫ్రస్ట్రేషన్ అంటే బాగుంటుందేమో! ఎందుకంటే ఆయన పాత్రే సినిమాలో హైలైట్. వరుణ్ తేజ్ కూడా చక్కగా నటించాడు. తెలంగాణ యాసలో మాట్లాడాడు. అయితే, ఆ యాస వరుణ్‌కు కృత్రిమంగా అనిపించింది. తమన్నా చాలా రోజుల తర్వాత పూర్తి స్థాయి కథానాయికగా కనిపించింది. మెహరీన్ కూడా పర్వాలేదనిపించింది. రఘుబాబు, రాజేంద్రప్రసాద్, ప్రకాష్‌రాజ్, నాజర్‌లు ఇలా ప్రతి పాత్ర నవ్వించడానికి ఉద్దేశించిందే! అన్నపూర్ణ, వై.విజయ జోడీగా కనిపించి నవ్వులు పంచారు.










# సేవకు నిదర్శనం...
# అన్యాయానికి సింహస్వప్నం కొణతాల సీతారాం

- ముక్కుసూటితనం, మంచితనం అతని ఆస్తులు
- ఆప్యాయత, అనురాగం అతని పెట్టుబడి
- ఎదుటి వారిలో సైతం సేవా గుణం ఆయన ఆశించే ప్రతిఫలం
- పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడడమే అతని లక్ష్యం




అనకాపల్లి : సృష్టిలో ప్రతి దానికి కారణం ఉంటుంది.. మానవుడికి సంబంధించి పరోపకారాయ మిదం శరీరం అని చెబుతున్నాయి అనేక వేదగ్రంథాలు..అంటే పక్కవాళ్లకి ఉపయోగ పడడం కోసమే మనిషి శరీరం స ృష్టించబడిందని అర్థం.. కానీ అటువంటి మనస్తత్వం ఉన్నవారు సమాజంలో ఎంతమంది ఉన్నారు? జల్లెడ పడితే ఒకరో ఇద్దరో కనిపిస్తారు.. అంత అరుదైన ఉన్నత వ్యక్తిత్వం గల మనిషి జనం మధ్య ఉంటే ఆ జనం ఎంత ఆనందంగా ఉంటారు, అదే వ్యక్తి జనం కోసం జనంతో కలిసి శ్రమిస్తే దాని ఫలితం ఎలా ఉంటుంది... ఈ రోజు అనకాపల్లి ప్రజలు ఎదురు చూస్తున్నది అలాంటి సందర్భం కోసమే! అంత ప్రత్యేకత అనకాపల్లిలో ఎందుకు సంతరించుకుందంటే రాష్ట్ర రాజకీయాల్లో అనకాపల్లి నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉంది. అలాంటి నియోజకవర్గంలో ఎన్నో ఎన్నికలు చూసిన జనం ఊహించకుండానే ఈ ఏడాది ఎన్నికలకు ముందు ఈ ప్రాంత జనావళి ఒక కొత్త రాజకీయ నాయకుడిని చూసింది.. ఏం చేస్తాడోనని ఎదురు చూసింది.. ఎన్నికల వేళ అతనిది మాయా? అనుకుంది.. రోజులు గడిచే కొద్దీ.. కాదు అది మానవ సేవ అని జనం గ్రహించారు.. పదవితో పనిలేకుండా ఆయన చేస్తున్న సేవలను చూసి అబ్బురపడ్డారు.. అందుకే ఈ రోజున అతడిని అక్కున చేర్చుకొన్నారు... ఇంతకీ ఇంత ఉపోద్ఘాతం చెప్పాల్సి వచ్చిన నేత ఎవరంటే " సీతారాం". ఈ రోజు అనకాపల్లిలో ఉన్న పరిస్థితి ద ృష్ట్యా అతనిని కొణతాల సీతారాం అనాలో లేక జనసేన సీతారాం అనాలో తెలియడం లేదు. ఎందుకంటే ఆయన జనసేన పార్టీలో చేరిన తర్వాత జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం సొంత నిధులతో అనకాపల్లి నియోజకవర్గంలో చేసిన అభివ ృద్ధి పనులను చూసి మురిగిపోయిన అనకాపల్లి జనం ఎంతో ఆప్యాయతతో అతని పేరును జనసేన సీతారాంగా మార్చేశారు. నిజానికి ఆ పేరే అతనికి కరెక్ట్ అనేది చాలా మంది భావన. ఎందుకంటే ఏదో ఈ రోజు జనసేన పార్టీలో చేరారు కాబట్టి సేవచేయడం అనేది కాదు. 18 సంవత్సరాలుగా సీతారాంతో పరిచయం ఉన్న వారందరికీ ఆయన సేవాతత్పరత ఎలాంటిదో తెలుసు. రాజకీయాల్లో ఉన్నారు కాబట్టి జనసేన సీతారాం గానీ లేకపోతే ఆయన ఎల్లప్పుడూ జనం కోసం సీతారాం అనేది లెక్కకు మిక్కిలి ప్రజల భావన. అయితే " తనకేంటి" అని ఆలోచించుకునే గుణం సీతారాంకు లేదని అతని సన్నిహితులు చెబుతున్నారు. ప్రజలు కూడా దాన్ని అంగీకరిస్తున్నారు. అయితే రాజకీయాల్లో ఎప్పటి నుంచో తెరవెనక హీరోగా ఉన్న సీతారాం కొద్ది నెలల క్రితం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ఎంతో గౌరవించి ఆ పార్టీలో చేరారు. నాటి నుంచి నేటి వరకు ఆయనకు ఆయన విద్య, వైద్యం, ఆకలి అనే మూడు అంశాలకు సంబంధించి నియోజకవర్గ పరిధిలో ఎక్కడ సమస్య కనిపించినా వెంటనే పరిష్కరం చూపిస్తున్నారు. సేవా కార్యక్రమాల కోసం ఆయన ఏకంగా విభాగాల వారీగా కమిటీలు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి క ృషి చేస్తున్నారు. 13 చోట్ల వ్యవసాయ బోర్లు వేయించారు. నియోజకవర్గంలో ఉన్న ఎంతో మంది పేదరికంతో బాధ పడుతుంటే వారికి నెలనెలా బియ్యం, వెయ్యి రూపాయలకు తక్కువ కాకుండా నగదు అందజేస్తున్నారు. అలాగే ఎంతో మందికి వైద్య పరమైన అవసరాలు కూడా తీరుస్తూ వారికి తన మనుషులు ఉండేలా చర్యలు తీసుకున్నారు.

ఇకపోతే ముఖ్యంగా చెప్పుకోవలసింది ఆయన తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ కోసం విజయవాడ ధర్నా చౌక్ లో 11 రోజుల పాటు చేసిన దీక్ష. దాని వలన ఆయన ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు తీసుకొచ్చి ఫ్యాక్టరీకి ఇంకోసారి జన్మనిచ్చారు. అలాగే ప్రస్తుతం కూడా అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ రైతులకు న్యాయం చేయాలని నెల రోజులకు పైగా దీక్షలు చేపట్టారు. దానికి తోడు ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహించారు. ఎంతకీ సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదనతో జన్మభూమి సభలో ఎమ్మెల్యే ప్రసంగిస్తుండగా వేదిక ముందు రైతులతో కలిసి ఆందోళనకు దిగి అరెస్టు కూడా అయ్యారు. ఇలా ప్రజల కోసం సీతారాం ఎంతో పాటుపడుతున్నారు. ఆయన సేవా ద ృక్పథం ఎలా ఉంటుందో చెప్పాలంటే.. గ్రామంలో పండుగ జరిగితే అన్న సమారాధన కోసం విరాళాలు సేకరిస్తారు. కానీ ఏ గ్రామంలో పండగ జరిగినా గ్రామస్తులకు ఆ ఇబ్బంది ఉండకూడదనే ఆలోచనతో సీతారాం తన సొంత నిధులతో ఇప్పటి వరకు సుమారు 100కు పైబడి గ్రామాల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో అన్న సమారాధనలు నిర్వహించి తన అసలైన ఉదారత చాటుకున్నారు. ఇన్ని చేస్తున్న సీతారాం ఏ రోజు ఏ పదవి ఆశించినట్టుగా కనపడదు. మీడియా కోరుండి వెళ్లి " మీ రాజకీయ లక్ష్యం ఏమిటి అని అడిగితే" ఆయన చెప్పే సమాధానం ఒక్కటే " పవన్ కళ్యాణ్ అనకాపల్లిలో పోటీ చేయాలి.. తద్వారా తద్వారా ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్టీ బలోపేతమై అత్యధిక స్థానాలు గెలవాలి" ఎంత ఆశ్చర్యం! ఇలాంటి మనసు ఉన్న నాయకుడిని ఎప్పుడూ చూడని జనం ఇలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా చూడాలని కోరుకుంటున్నారనేది నిస్సందేహం. అయితే దీనికి సీతారాంలో ఆసక్తి ఉండాలి..

అతని పార్టీ అతనిని ఆశీర్వదించి పంపాలి..అవన్నీ సంస్థాగత విషయాలు.. కానీ సీతారాం అంటూ అనకాపల్లి ఎమ్మెల్యేగా పోటీ చేస్తే మిగతా పార్టీలు మూటాముల్లె సర్దుకోవడం ఖాయమని రాజకీయ విశ్లేషకుల అంచనా.. చూద్దాం ఏం జరుగుతుందో.. అనకాపల్లిలలో సీతారాం ప్రభంజనం ఎలా ఉంటుందో.. కానీ ప్రజలైతే మాత్రం ఇతడినే ఎమ్మెల్యేగా కోరుకుంటున్నారనేది గ్రౌండ్ రిపోర్టు..


అనకాపల్లి సభలో ప్రసంగిస్తునన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో సీతారాం


ఉద్దానంలో జనసేనానితో కలిసి పర్యటిస్తున్న సీతారాం


సొంత నిధులతో సాగునీటి బోర్లను ఏర్పాటు చేస్తున్న సీతారాం



పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరిన సీతారాం


విజయవాడ ధర్నా చౌక్‌లో తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ కోసం ప్రసంగిస్తున్న సీతారాం


పేద విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేస్తున్న సీతారాం


జనసైనికుడి పాదయాత్రను అనకాపల్లిలో ప్రారంభించిన సీతారాం


పాదయాత్రలో భాగంగా వృద్ధురాలినడిగి సమస్యలు తెలుసుకుంటున్న సీతారాం


సుగర్ ఫ్యాక్టరీ పని తీరును పరిశీలిస్తున్న సీతారాం



క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తున్న సీతారాం


సౌర యాగంలో సీతారాం భాగస్వాం


టి. వెంకుపాలెం రైతుల కోసం దీక్షలో దిగిన సీతారాం

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com